# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

రైతులే ప్రభుత్వానికి అండ:ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ


విజయవాడ | సంపుటి:13 | సంచిక:231 | బుధవారం | జనవరి 22 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




-ఓ రూపమా
ఇంకెన్ని
రూపాలు
మారుస్తావే..
-ఓ పరువా
నీకెన్ని పాడు
రోజులొచ్చినవే..
-అధికారమా
నీకెంత
అహంకారమో గా...

-అన్యాయమా
నీకేందుకే
అంత ఆప్యాయత
వారి మీద. .
-ఓ కాలమా నీ
కేందుకే ఈ
పోగాలం ..
-ఓ కారా ఇంకెన్ని
షికార్లు చేసి
పుకార్లు పుట్టిస్తావ్..

-ఓరి అపర బ్రహ్మ
ఇంకెన్ని డ్రామాలు వేస్తావ్...
-ఓ కాటి కాపరి ఇంకెన్ని
కొంపలు కూలుస్తావ్...
-పరాయి రాష్ట్రంలో మన పాపం
అందరికి తెలిసిందే గా..
-రూపం మారినా
నిజ రూపం మాసి పోదుగా ..
-ఎల్లలు దాటిన వెంట రాదా వేదన ..
-ఆచారం పేరుతో ఎన్ని అపచారాలు
చేయొచ్చా..
-కాసులు విసిరి కానీ పనులు
చేస్తుంటే కానరావంటవా..
కాలమనేది కంట కనిపెట్టకుండా
ఉంటుందా..
ఏమిటీ కలికాలపు పనులు..

# ఆహా ఈ రంగు రాళ్లకు ఎన్ని రెక్కలొచ్చెనుగా..


(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి క్రైం) "కొత్తగా రెక్కలొచ్చెనా గూటి లోని గువ్వ పిల్లకి మెత్తగా రేకు విచ్చెనా మెత్తగా రేకు విచ్చెనాకొమ్మ చాటునున్న కన్నె మల్లికి కొమ్మ చాటునున్న కన్నె మల్లికికొత్తగా రెక్కలొచ్చెనా మెత్తగా రేకు విచ్చెనాకొండ దారి మార్చింది కొంటె వాగు జోరుకులు కులెన్నో నేర్చింది కలికి ఏటి నీరు బండరాల హోరు మారి పంట చేల పాటలూరిమే ఘాల రాగాల మాగాణి ఊగేల సిరి చిందులేసింది కను విందు చేసిందికొత్తగా రెక్కలొచ్చెనా మెత్తగా రేకు విచ్చెనావెదురులోకి ఒదిగిందీ కుదురులేని గాలిఎదురులేక ఎదిగిందీ మధురగానకేళిబాష లోన రాయలేని రాసలీల రేయి లోని యమున తరంగాల కమనీయ శృంగార కలలెన్నో చూపింది కళలెన్నో రేపిందికొత్తగా రెక్కలొచ్చెనా గూటి లోని గువ్వ పిల్లకిమెత్తగా రేకు విచ్చెనా మెత్తగా రేకు విచ్చెనాకొమ్మ చాటునున్న కన్నె మల్లికి కొమ్మ చాటునున్న కన్నె మల్లికికొత్తగా రెక్కలొచ్చెనా మెత్తగా రేకు విచ్చెనా"అన్న చందాన.. ఇక్కడ రంగురాళ్లకు కారు చక్రాలకు కూడా కొత్తగా రెక్కలొచ్చి రయ్ రయ్ మంటూ రోడ్లపై తిరుగుతూ రోత కూతలు కూస్తుంటే రాదా పోగాలం అన్న ఆవేదన చెందుతున్నారు కొంతమంది కారు జోరు చూసి. పైన ఉదహరించిన పాటకు ఓ అద్భుతమైన అర్థం ఉంది.ప్రకృతి కాంతతో పోలుస్తూ కవి కన్నె పిల్ల మనస్సుపై చక్కటి రచన చేశారు అప్పటి మహానీయులు.

మిగతా 2లో

# అక్కడెందుకు కన్నాలు వేశారు..

## ఇక్కడెందుకు సున్నాలు వేయిస్తున్నారు..

-అక్కడ అసత్యమైతే ఇక్కడెలా సత్యమైనది..
-ఈ సత్యా అసత్యాలు సందుల్లోనా..
-సంచి నింపితే అంతా సత్యమవుతుందా..
-అక్కడ సంచి నింపడం లో అలసత్వం వహించారా..



-నింపిన సంచి సరి తూగడం లేదని అసత్యం చేసారా..



-సంచుల కోసం కాకుండా సత్యం కోసమే పనిచేసారా..
-మీ సత్యం సూపర్ మరి ఇన్ని
అసత్యపు పనులు చేస్తున్నారే..

-ఇన్ని అసత్యాలు చేసినా అడిగే వారు లేరా..
-ఈ అడ్డగోలు వ్యవహారం ఇక ఇంతేనా..
-ఇదేమి దుర్మార్గం రా అయ్యా..
-మీకు కావాల్సిన వారయితే ఓకే..
కానీ వారు అయితే కూల్చివేతే..
-కూల్చివేత తప్పు కాదు ..





-మీ తప్పుడు విధానాలే కొంత నీచం..
-ఉచ్ఛము నీచము కూడా ఉండదా ఓ నీతి లేని అధికారులారా..
-మీ కుట్రలతో కూటమి ప్రభుత్వానికి కష్టం రాదా..
-నాటి కుట్రలు వద్దనేగా కూటమికి పట్టం కట్టారు ..
-మీ కుట్రలతో కూటమికి కానీ కాలం తెచ్చి పెడుతున్నారు గా..
-కమిషనర్ గారు కన్నెత్తి చూడరా ఈ కుట్రలు..
-ఈ అక్రమ కట్టడాల కుట్రలకు కళ్లెం వేసేవారెవరు...

**పూర్తి వివరాలు వచ్చే సంచిక లో మీ ప్రజాభూమి లో**







# వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు

## రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

-గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉంది
-స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానం
-గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తాం
-ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను అందిపుచ్చుకోండి
-దావోస్ సీఐఐ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



దావోస్ : వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయుల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని :** ''25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి.

మిగతా 2లో

# చంద్రబాబే స్టీల్ ప్లాంట్ కు ఊపిరిపోశారు : మంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,విజయనగరం

విజయనగరం జిల్లాలో ఎనబై శాతం రోడ్లు పూర్తి అయ్యాయి. ఈ నెలాఖరికి 100 శాతం పూర్తి చేస్తాము అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ మంత్రి అయ్యాక ఎన్ ఆర్ ఈ జీఎస్ వందల కోట్లతో పనులు చేపట్టాము. ఫ్రీ హోల్డ్ భూములపై క్యాబినెట్ లో చర్చించాం. జిల్లాలో రెవెన్యూ అధికారులతో మాట్లాడాం. ఎవ్వరికి కొమ్ముకాయకుండా రెవెన్యూ సిబ్బంది పని చెయ్యాలని అధికారులను ఆదేశించాం. ఎవ్వరిదీ ఒక సెంటు భూమి కూడా తప్పు జరగ కూడదని చెప్పాం. లాంగ్ స్టాండింగ్ ఉన్న అధికారులను బదిలీ చేసేశాం. గత ప్రభుత్వంలో ఆరోపణలు ఉన్న అధికారుపై విచారణకు ఆదేశాలు ఇచ్చాం.ఇక ప్రతి పక్షాలు విశాఖ స్టీల్ పై బురద జల్లుతున్నారు. పోరాటం చేసిన వ్యక్తి లపై తప్పుడు కేసులు పెట్టారు. విజయ సాయి రెడ్డి ఏం చెయ్యలేక పాదయాత్ర చేసారు. జగన్ కేసు నుంచి వెసులుబాటు కోసం ఢిల్లీ వెళ్లేవారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వస్తే కోట్ల రూపాయలు తీసుకొస్తున్నారు. కేంద్రాన్ని చంద్రబాబు కలియడంతోనే స్టీల్ ప్లాంట్ కు ఊపిరి వచ్చింది. చంద్రబాబే స్టీల్ ప్లాంట్ కు ఊపిరిపోశారు. ప్రైయివేటైజేసన్ చేసే ఆలోచన లేక కనకనే కేంద్ర నుంచి ప్యాకేజీని తీసుకొచ్చాం అని హోం మంత్రి పేర్కొన్నారు.



# టర్కీలో అగ్ని ప్రమాదం .. 66 మంది మృతి

ఇస్తాంబుల్ : టర్కీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. స్కీ రిసార్టులో జరిగిన ప్రమాదంలో 66 మంది మరణించగా, 51 మందికి గాయాలైనట్లు అంతర్గత వ్యవహారాల మంత్రి మంగళవారం ప్రకటించారు. రాజధాని అంకారాకు వాయువ్యంగా 170 కి.మీ దూరంలో ఉన్న కర్టల్‌కయా హోటల్‌లో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. మంగళవారం తెల్లవారుజామున 3.27 గంటలకు మంటలు అంటుకున్నాయని అన్నారు. ఆ సమయంలో హోటల్‌లో 238 మంది ఉన్నారని, ప్రమాదానికి గల కారణం తెలియాల్సి వుందని చెప్పారు.

# ఆర్మీ జవాన్ కార్తీక్ మృతికి వైయస్ జగన్ సంతాపం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి :

జమ్మూకశ్మీర్‌లోని సాపోర్ జిల్లాలో ఉగ్రవాదులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆర్మీ జవాను పంగాల కార్తీక్ మృతి పట్ల వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జాతి కోసం కార్తీక్ అత్యున్నత త్యాగానికి వైయస్ జగన్ నివాళులర్పించారు. ఈ కష్ట సమయంలో అతని కుటుంబ సభ్యులకు దేవుడు బలం అనుగ్రహించాలని ప్రార్థిస్తూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

ప్రజాభూమి

## కాశీబుగ్గలో అన్నా క్యాంటీన్ పరిశీలన

ప్రజాభూమి పలాస:
కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ రామారావు మంగళవారం పరిశీలించారు ఈ



సందర్భంగా భోజనాలు ఎలా ఉన్నాయని అక్కడున్న వారికి అడిగి తెలుసుకున్నారు పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా లో పరిశీలించి సిబ్బందికి సూచనలు అందజేశారు

# ఆహా ఈ రంగు రాళ్లకు ఎన్ని రెక్కలొచ్చెనుగా..

మొదటిపేజీ తరువాయి

ఇంత అపార మధురమైన భావవ్యక్తీకరణ తో స్త్రీని చూసిన చూస్తున్న ఈ కలికాలం లో ఓ కాటి కాపరి లాంటి వాడు తన అవకాశం ఆర్భాటం కోసం అబలను అనాలోచితంగా మాట్లాడటమే కాకుండా ఆటవస్తువు వలె అవమానకర రీతిలో అవహేళన చేస్తుంటే ఆహా ఓహో అని ఆ చుట్టూ చేరి ఆ రూపాయి కోసం అపురూపం అంటుంటే ఇంతటి అన్యాయపు కాలం లో ఉన్నామా అన్న ఆలోచన కలిగితేనె అసహ్యం వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదంతా ఇలా ఎందుకు చెప్ప వలసి వస్తుందంటే...అప్పటికే పాడుబడ్డ ఒక రంగంలోకి ఒక రంగు రాళ్ళ వాడు వచ్చాడు.ఆ రంగు రాళ్ళ వాడు లేని జబ్బులు ...ఉన్నవారి నుండిలేని భయాలు సృష్టించి జేబులు నింపుకోవడం లాంటివి చేసుకుంటూ బడాయి కోసం బాహుబలి లాగా చిల్లర వెదజల్లుతూ వెర్రి వెకిలి చేష్టలు చేయడానికి ఒక వేదికను ఎంచుకున్నాడు.అప్పటికే అక్కడ వెకిలి చేష్టలు కథలు వెతలుగా అక్కడ ఉన్నాయి.వీటికి తోడు ఒక అధికారం కూడా అక్కడ పాగా వేయాలని ఎన్నో తంటాలు పడుతుంటే అయ్యా చూసాము లే అని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచడం జరిగింది.

ఇలా జరుగుతున్న పరిణామంలో పరువు సమాజ సేవ అని చెప్పుకునే వారు అక్కడ పావులుగా మారి పరువు తక్కువ పనులు చేస్తూ పబ్బం గడుపుకుంటుంటే ఓ రూపం అక్కడ తన రూపానికి చోటు విలువ ఆదరణ లేదని మౌనంగా ఉంటూ మనుషుల మధ్య మాయదారి మాటలు మోయటం అమ్మో అదేమి లేదంటూనే మౌన ముని లాగ ముంచే పనులు చేస్తూ ముష్టి కోసం ఉంటుంది. ఇలా ఉన్న ఆ ప్రపంచంలోకి కారు చక్రాలు వచ్చాయి.ఆ కారు చక్రాలు ఎటు తిరిగితే అటు అంతా మంచి... లేదంటే కూసే కారు కూతలు అన్ని ఇన్ని కావు.సరే ఆ కారు కూతల్లో ఎంత నిజమున్నదన్నది కాలమే సమాధానం చెప్పి తెతీరుతుంది అనుకోండి.ఇలా కుట్రలన్ని ఒక చోటికి చేరి కానీ వారు ఎవరు అయిన వారు ఎవరు అన్నది అప్పటికప్పుడు మాత్రమే అనుకోవడం ఏమి కుట్రలు చేయాలి...ఎలా కక్కుర్తి పనులకు ఒడిగట్టాలి అని ఓ చోట చేరడం జరుగుతుంది.ఇక్కడ ప్రదానం గా అధికారం ఉందని దానితో అటు ఉదయించే సూర్యుణ్ణి ఇటు వైపు ఉదయించే విదంగా చేయ గలమని బ్రమ పడుతూ ఒక అపర బ్రహ్మతో కలసి ఓకే చోట తిట్టుకోవడం ఆపై అంతం చేస్తామని అవాకులు చవాకులు పేలడం ఆ కొండూరుకు వెళ్లి ఆలింగనం చేసుకుని అతి నీచమైన పనులు ఆర్భాటంగా చేయడం మొదలు పెట్టడం అనవాయితిగా మారింది. అయితే అదే ప్రపంచంలో మోసపోయిన కొందరు అంతా ఆ సర్వేశ్వరుడే చూసుకుంటాడని ఆవేదన తో ఉండటం జరుగుతుంది. పరాయి ప్రాంతంలో మందిని ముంచి ముష్టి పనులు చేసి మాయమాటలు చెబుతుంటే ఎల్లలు దాటినంత మాత్రాన వెంట రాకుండా ఉంటుందా ఆ వేదన అని వేయి కళ్లతో ఎదురుచూస్తుంది ఎర్రి లోకం. ఆచారం ఆచరణలో లేక కాసులున్నాయని కళ్ళు నెత్తి కెక్కితే కలి అనేది కళ్ళతో చూడ కుండా ఉంటుందా అంటూ కన్నీటితో ఎదురుచూస్తుంది ఈ కలికాలం.కాలమనేది తప్పక అన్నిటికీ సమాధానం చెప్పి తీరక పోదా అని వేచి చూస్తోంది ఈ కథా ప్రపంచం.

## మెగా రక్తదాన శిబిరం



ప్రజాభూమి పలాస: అందరికీ మీ సోదరీ గౌతు శిరీష నమస్కారములు గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం జనవరి 18న జరిగే మెగా లెజెండ్రీ బ్లడ్ క్యాప్పి సందర్భంగా ఈసారి కొన్ని కారణాలు వల్ల మన నియోజవర్గంలోని 22వ తారీఖున చేయడం జరుగుతుంది ప్రతి సంవత్సరం ఉత్తరాంధ్ర లో పలాస ఎలాగైతే అత్యధిక బ్లడ్ డొనేషన్ క్యాన్స్ తో ఎలా అయితే గుర్తింపుని ఇచ్చారో పలాస నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం జనసేన మరియు బిజెపి కుటుంబ సభ్యులుతెలుగుదేశం జనసేన మరియు బిజెపి కుటుంబ సభ్యులు సోదరులు రక్తదానం చేయాలని ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరూ ఇప్పటివరకు మాకు సహకరిస్తున్న దాతలు అందరు కూడా ప్రతి సంవత్సరం లాగే పెద్ద ఎత్తున తరలివచ్చి రేపు ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భంగా జరగనున్న మెగా లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో మీ అందరి సహకారంతో విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను అని గౌతు శిరీష తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి..అనుమానాస్పద విద్యుత్ వైర్లు ఏర్పాటుపై విచారణ

నా భర్త మరణం పై అనుమానం

ప్రజాభూమి పలాస:



నిన్న రాత్రి ఒక విషాద సంఘటన చోటు చేసుకుంది. రామకృష్ణాపురం గ్రామానికి సమీపంలోని రైతు, 57 ఏళ్ల తెప్పన ఢిల్లీ రావు, పొలం వద్ద అనుమానాస్పదంగా ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్ల కారణంగా మృతి చెందాడు.ప్రముఖంగా వ్యవసాయం చేసే ఢిల్లీ రావు, నిన్న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో తన పొలాన్ని పరిశీలించడానికి ఇంటి నుంచి వెళ్లాడు. దాదాపు 9 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో ఆయన భార్య బంధువు ప్రశాంతకు ఫోన్ చేసి, భర్తను వెతకాలని కోరింది.ప్రశాంత, మరింత సమయం గడిచాక, తన తల్లి వారం 11 గంటలకు ఫోన్ చేసి "మీ భర్త పొలం కట్టు వద్ద చనిపోయి పడి ఉన్నారు. పక్కన కరెంటు వైర్లు ఉన్నాయి" అని తెలిపాడు.విద్యుత్ వైర్లు? ఈ సమాచారం విన్న తర్వాత ఢిల్లీ రావు భార్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే పొలానికి వెళ్లారు. అక్కడ వారికి కనిపించినది శుభసూచకమైన విషయం కాదు. ఈ పొలంలో, దుర్మార్గంగా చిన్న చిన్న కర్రలకు కరెంటు వైర్లు చుట్టి, అవి ప్రమాదకరంగా ఏర్పాటుచేయబడినట్లు కనిపించింది. ఢిల్లీ రావు అవి గమనించకపోవడం వలన విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.ఈ విద్యుత్ వైర్లను ఎవరు, ఎందుకు ఏర్పాటు చేశారో ఇంకా తెలియదు. ప్రజల ప్రాణాలను రక్షించడానికి ఈ విధానాలు చాలా ప్రమాదకరంగా మారాయి. ఢిల్లీ రావు కుటుంబం ఈ సంఘటనపై తీవ్ర దిగ్గ్రిహస్తం వ్యక్తం చేస్తోంది.పోలీసులు మరియు విద్యుత్ శాఖ అధికారులు ఈ సంఘటనపై విచారణ చేపట్టారు. అక్రమంగా ఏర్పాటుచేసిన ఈ విద్యుత్ వైర్ల ద్వారా మరొక ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం మరియు గ్రామస్తులు కోరుతున్నారు.



**నా భర్త మరణం పై అనుమానం..**

ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా పొలంలో క్రిందన చిన్న చిన్న కర్రలకు కరెంటు వైర్లు చుట్టి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు అది గమనించని నా భర్త సదురు కరెంటు వైర్లు తగిలి విద్యుత్ ఘోతకానికి గుర్రై కొంత కాలిపోయి చనిపోయాడు నా భర్త మరణం పై అనుమానం ఉన్నది కావున నా భర్త మరణం గల కారణమైన ఎలక్ట్రికల్ వైర్లు ఏర్పాటు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మృతుని భార్య కోరింది.

# వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు

మొదటిపేజీ తరువాయి

సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు.'' అని చంద్రబాబు అన్నారు.

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్** :నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాస యోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం** : GDP వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028 నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047' ప్రణాళికలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, సుస్థిర ప్రభుత్వంతో కూడిన 'దార్శనికత కలిగిన నాయకుడు' మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**సర్ణాంధ్ర - 2047 విజన్** :స్వర్ణాంధ్ర – 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర – 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్** :భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (GLC) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు-పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్-టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీ-గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ** : రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లు-భయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు.

**మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు** : సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్-మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 MW పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల (MMT) గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు.

**ఏపీలో భారీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు**:భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధానమంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు**:ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్ (EV)ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు**:స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు - అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

అలాగే... పేదరికం, సమాజంలో అసమానతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడి గా మందా నాగ మల్లేశ్వరరావు మాదిగ నియామకం



ప్రజాభూమి ప్రతి నిధి, జి.కొండూరు:

ఎమ్మార్పీఎస్ విజయవాడ గాంధీ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ అమరావతి రాజధాని అధ్యక్షుడిగా మంద నాగమల్లేశ్వరరావుని, అలాగే ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరు పోరు వెంకటేశ్వరరావు మాదిగను నియమించారు. అనంతరం ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ, ఫిబ్రవరి 5వ తారీఖున బుధవారం ఎస్సి వర్గీకరణ లక్ష్య సాధన కోసం ఆంధ్ర -తెలంగాణ రాష్ట్రల జాతీయ సమావేశం ఉదయం 10 గంటలకు విజయవాడ, ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు జరుగుతుందని, ఈ జాతీయ సమావేశాన్ని ఆంధ్ర, తెలంగానా మాదిగ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి యేసుపాదం, జి.కొండూరు మండల అధ్యక్షులు కోపూరు ఏడుకొండలు, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు నంబూరు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో వసంత రూటే...... సపరేటు!

**-వసంత అనే పేరు మైలవరం నియోజకవర్గం లో ఒక బ్రాండ్ ..**
**-వసంత వ్యక్తిత్వం వలనో .... వసంత మంచి పాలన వలనో....**

**నియోజవర్గ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న వసంత వెంకట కృష్ణ ప్రసాద్**

ప్రజాభూమి ప్రతి నిధి,జి.కొండూరు:



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అంటే తెలియని వారు అంటూ ఎవరు ఉండరు.నియోజకవర్గంలో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంచి పాలన చేస్తున్న నాయకుడిగా నియోజవర్గ ప్రజల గుండెల్లో పేరు గడించారని అనడంలో అతియో శక్తి కాదు.కుల-మత వర్గ బేధాలు లేకుండా మైలవరం నియోజవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గా చెప్పుకోవచ్చు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ... నియోజకవర్గంలో సామాన్యుడికి ఏమైనా సమస్యలు వస్తే నేరుగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కలిసి చెప్పుకునే పరిస్థితి ఎమ్మెల్యేగా వసంత పాలన అందించటం విశేషం!

అలాగే 2024 కూటమి ప్రభుత్వం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం విశేషం!మైలవరం నియోజకవర్గంలో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అంటే ఒక బ్రాండ్ గా చెప్పుకుంటున్నరని అనడంలో అతియోశక్తి కాదు.వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తన స్వార్థం కోసం కాకుండా.... నియోజవర్గ ప్రజల మంచి కొరకు... మైలవరం నియోజక వర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని,నియోజ వర్గ ప్రజలు చెబుతుండడం విశేషం!మైలవరం నియోజ వర్గంలో ఎమ్మెల్యేగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మైలవరం నియోజకవర్గాన్ని ఒక రామరాజ్యంగా పాలిస్తున్నారని పలువురు రాజకీయ విశ్లేషకులు చెప్పడం విశేషం! మైలవరం నియోజకవర్గం లో ఎక్కడ చూసినా వసంత అనే పేరు తప్ప....మరొక పేరు వినపడకపోవడం విశేషంగా చెప్పుకోవచ్చు.



## గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

### ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ!

ప్రజాభూమి ప్రతి నిధి, జి. కొండూరు:

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండలం, వెలగలేరు ప్రాథమిక వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గర్భిణీల సంరక్షణ,అవగాహన మరియు కౌన్సిలింగ్ కార్యక్రమంలో జరగగా ముఖ్య అతిధిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూగర్భిణీ స్త్రీలు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని,ఎంతో ఆశాగా మీరు మీ కుటుంబాలు పుట్టబోయే బిడ్డ కోసం ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారు, మీరు ప్రయాణ విషయంలో ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా ANM లు, ఆశా వర్కర్స్ ఎప్పటికప్పుడు వారికీ తగు జాగ్రత్తలు తెలియజేయాలనీ కోరారు. అనంతరం శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం



ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సుహాసిని,ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ , ఎమ్మార్వో వెంకటేశ్వరరావు , డాక్టర్ మాధురి దేవి,వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు...

### - జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

15వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, జిల్లాకు చెందిన కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 23వ తేది గురువారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ మరియు క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లి రమేష్ ను స్వయంగా లేదా 9487916504 నందు సంప్రదించాలని డా.జి. లక్ష్మీశ తెలిపారు.

## ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -రెండు విడతల్లో నమోదు ప్రక్రియ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న చిన్నారుల ఆధార్ నమోదుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న ఆధార్ నమోదు కోసం హిందూపురం మండల వ్యాప్తంగా రెండు విడతల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈనెల 21, 27వ తేదీలలో చలివెందల, 22, 28వ తేదీల్లో మలుగూరు, 23, 29వ తేదీల్లో కగ్గల్లు, 24, 30వ తేదీల్లో బాలంపల్లి గ్రామాల్లో ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. అదే విధంగా 21, 27వ తేదీల్లో కొటిపి, బేవినహళ్లి, 22, 28వ తేదీల్లో పూలకుంట, 23, 29వ తేదీల్లో కిరికెర -1, 3 , 24, 30వ తేదీల్లో కిరికిర -2 గ్రామాల్లో ఆధార్ నమోదు జరుగుతుందని తెలిపారు. దీనికి తోడు 21, 27వ తేదీల్లో చౌళూరు-1, 22, 28వ తేదీల్లో తూమ కుంట, 23, 29వ తేదీల్లో సందేబిదనూరు, 24, 30వ తేదీల్లో చౌళూరు-2 గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు జరుగుతాయని, ఇప్పటివరకు ఆధార్ నమోదు చేసుకొని వారందరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## అన్నా క్యాంటీన్ల నిర్వహణకు వితరణ

### -బాలయ్యకు రూ.2,01,116/- విరాళం అందించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం స్థానిక హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు దాతృత్వం చాటుకున్నాయి. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమానికి తమ వంతు సహకారంగా రూ. 2,01,116/- విరాళాన్ని మంగళవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్ల ద్వారా బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, అందుకోసం తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం విరాళం అందించడం పట్ల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు , కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రియాజ్ లతోపాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

## పాఠశాలలో బాలికల స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఏర్పాటు.

ప్రజా భూమి ,లేపాక్షి:



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలికల విభాగాన్ని మంగళవారం ప్రధానో పాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. పి ఎం శ్రీ పాఠశాలల్లో తప్పనిసరిగా స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలికల విభాగం కూడా ఉండాలన్న నిబంధనల మేరకు బాలికల యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి గిరిధర్, ఏ ఎస్ ఓ నాగరాజు, కోశాధికారి ఫణి భూషణ్, డిఓసి నాగరాజు, చిలమత్తూరు ఎంఈఓ సాల్మన్ రాజులు విద్యార్థినిలతో సమావేశం నిర్వహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ నియమ నిబంధనలను తెలియజేశారు. అందులో 13 మంది బాలికలను స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ రోజా మెర్సీ రాణి మాట్లాడుతూ, బాలికలను స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చైతన్య పరచి ఉన్నత స్థాయికి ఎదిగేందుకుతన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిడి రామాంజనేయుల తో పాటు పలువురు పాల్గొన్నారు.


## యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు నరేంద్ర సింగ్ బేడీ మృతి దేశానికి, జిల్లాకి తీరని లోటు

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం

యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు నరేంద్ర సింగ్ బేడి పెనుగొండ గుట్టూరు వద్ద గల తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం తుది శ్వాస విడిచారు. బేడీ మరణం దేశానికి, మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాకు అపారమైన నష్టం వాటిల్లిందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన బేడి 1970కి పూర్వం అనంతపురం జిల్లాకు వచ్చి, స్పెయిన్ దేశము నుంచి వచ్చి ఆర్డిటిని స్థాపించిన ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫెర్రర్ తో పాటు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ తరువాత 1970లో సొంతంగా యంగ్ ఇండియా ప్రాజెక్టును స్థాపించి పేదలకు భూములు పంచడంతోపాటు, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశారు. వేలాది పేద కుటుంబాలలో వెలుగులను నింపాడు. అనేక పేద ప్రజలందరికీ కన్నతండ్రిల్లా సేవ చేశాడన్నారు. స్త్రీలకు సమాన హక్కులు ఉంటేనే దేశం అభివృద్ధి చెందినట్లు నమ్మిన మహనీయుడు, మహా మనిషి అన్నారు. అతని మరణ వార్త విన్న రాయలసీమ ప్రజలు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కొంతమంది కన్నతండ్రిని కోల్పోయినట్లు కంట నీరు పెట్టుకున్నారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్న నాకు1992లో పరిచయమైన బేడీ అనేక ట్రైనింగ్ ప్రోగ్రాములలో తనను భాగస్వామి చేశాడన్నారు. ముఖ్యంగా 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టం రూపకల్పనలో, అమలులో ప్రధాన భూమిక పోషించాడన్నారు. ఆ పథకం సజావుగా సాగడానికి ఏర్పాటుచేసిన సోషల్ ఆడిట్ లో నేను ఎస్ఆర్పిగా, పని చేస్తున్నప్పుడు, అప్పటికే అతని వద్ద యంగ్ ఇండియా ప్రాజెక్టులో పనిచేసిన అనేకమందిని నా దగ్గర డిఆర్పి, ఎస్ఆర్పిలుగా చేర్చుకొన్న కారణంగా, ఎంతో నిజాయితీగా పనిచేసి, ఆ సంస్థకు వన్నెతెచ్చారు. అది చూసిన బేడీ తన దగ్గర పనిచేసిన వారు ఆ సంస్థలో నిజాయితీగా పనిచేస్తున్నందులకు ఎంతగానో గర్వపడ్డారు.అతని మరణంతో ఈ జిల్లా ఒక గొప్ప మహనీయుని, మానవతావాదిని కోల్పోయిందని, ఇది ఎవరు తీర్చలేని లోటు అని, ప్రజాభూమి బ్యూరో ఇంచార్జ్ అనంతపురం డి. రాజా హెూన్నూర్ నరేందర్ సింగ్ బేడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.







## సూర్యఘర్ లబ్దిదారులకు డిల్లీ గణతంత్ర వేడుకల ఆహ్వానం అభినందనీయం...

**- జిల్లాకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు గణతంత్ర వేడుకల వీక్షణకు అవకాశం..**

**- రెండు లక్షల సూర్య ఘర్ కనక్షన్‌ల రిజిస్ట్రేషన్ లక్ష్య సాధనకు చర్యలు..**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ సౌర విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఎటువంటి బిల్లు చెల్లింపులు లేకుండా ఉచితంగా విద్యుత్ వినియోగించుకుంటున్న జిల్లాకు చెందిన ఆరుగురు లబ్దిదారులు డిల్లీలో నిర్వహిస్తున్న గణతంత్ర వేడుకలలో పాల్గొనేందుకు కేంద్ర నుండి ఆహ్వానం అందుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని వేడుకలను విక్షించేందుకు ఆహ్వానం అందుకున్న లబ్దిదారులను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు ప్రారంభించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులను ఆకట్టుకుంటుందన్నారు.
రెండు లక్షల రిజిస్ట్రేషన్ల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు



59 వేల మందికి పైగా లబ్దిదారులు వారి పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు ఆరు వందలకు పైగా కనెక్షన్లు మంజూరు చేసి గ్రౌండిరగ్ చేయడం జరిగిందన్నారు. కనెక్షన్లు పొందిన లబ్దిదారులు గతంలో సాదరణ విద్యుత్‌ను వినియోగించుకుని నెల వారి బిల్లులను చెల్లించేవారన్నారు. సూర్యఘర్ కనెక్షన్ ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించుకుని ఎటువంటి బిల్లు చెల్లించకుండా ఉచితంగా వారికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చుకుంటున్నారన్నారు. సూర్యఘర్ కనెక్షన్లను వినియోగించుకుంటు ఉంచితంగా విద్యుత్ వాడుతూ జీరో చెల్లింపుదారులలో జిల్లాకు చెందిన ఆరుగురికి డిల్లీలో డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని వేడుకలను విక్షించేందుకు ఆహ్వానం పంపడం జరిగిందన్నారు. ఒకొక్క రాష్ట్రం నుండి 10 మంది లబ్దిదారులకు ఆహ్వానం అవకాశం కల్పించారని మన రాష్ట్రం నుండి కూడా 10 మంది లబ్దిదారులకు అవకాశం కల్పించగా అందులో ఆరుగురు లబ్దిదారులు ఎన్‌టిఆర్ జిల్లా కావడం గర్వకారణం అన్నారు. విజయవాడకు చెందిన మేడ పద్మకృష్ణ, గుంటుపల్లికి చెందిన ఎఆర్‌పిఆర్ ప్రసాద్, పోరంకికి చెందిన కోనేరు రవికుమార్, రామవరపాడుకు చెందిన వి. బుచ్చయ్య చౌదరి, ప్రసాదంపాడుకు చెందిన యం. వెంకటేశ్వరావు, కంచికచర్లకు చెందిన కె.సాయి కృష్ణలు ఈనెల 26వ తేదీ డిల్లీలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించనున్నారని తెలిపారు. వీరిని సూర్తిగా తీసుకుని సూర్యఘర్ విద్యుత్ కనెక్షన్ రిజిస్ట్రేషన్‌కు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్ కొరకు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బృందాలు రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికీ పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్స్ పొందే అవకాశం ఉందన్నారు. లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకపాత్ర వహించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో లబ్దిదారులతో పాటు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీస్ యం. భాస్కరరావు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మా సమస్యలుగా భావిస్తా

**ఏపీ ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ**

**విద్యుత్ ఉద్యోగులు రాత్రింభవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు**

**విద్యుత్ ఉద్యోగులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తారు**

**రాబోయే కాలంలో రెన్యూవబుల్ ఎనర్జీ కే ఎక్కువ అవకాశాలు**

**-గొట్టిపాటి రవికుమార్, విద్యుత్ శాఖ మంత్రి**





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ వివిధ దశల్లో ఉందని దానిపై త్వరలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం వెన్యూ కన్వెన్షన్ హాల్లో విద్యుత్ ఉద్యోగులు (ఏపీఎస్ఈబీ) ఏర్పాటు చేసిన డైరీ-2025, క్యాలెండర్ ప్రారంభ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఏపీఎస్ఈబీ ఉద్యోగులు డైరీ - 2025ని మంత్రి ఆవిష్కరించారు. క్యాలెండర్ ను ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఇంజనీర్లు సంస్థ మనుగడ కోసం రాత్రింభవళ్లు పనిచేస్తారని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ అని అన్నారు. జిల్లాల్లో ఏఈలు, లైన్ల మెన్ల సిబ్బంది కొరత ఉందని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినా విద్యుత్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నారన్నారు. వేరే రాష్ట్రాల విద్యుత్ బోర్డుల కన్నా మన రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని, ఉద్యోగులు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది 24 గంటలూ పనిచేసి రాష్ట్రానికి నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రాత్రనక, పగలనక పనిచేస్తు న్నారని, విజయవాడ వరదల్లో నేను వారి పనితనాన్ని ప్రత్యక్షంగా చూసానన్నారు. విజయవాడ వరదల్లో బాధితులకు అండగా ఉంటూనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రూ. 10 కోట్ల ను ముందుగా విద్యుత్ ఉద్యోగులు విరాళంగా అందించాం ్నారు. వివిధ శాఖల సిబ్బంది దాన్ని స్ఫూర్తిగా తీసుకుని వరద బాధితులకు విరాళాలు అందించారన్నారు. ప్రతి ఏడాది పవర్ సెక్టార్ లో 6-7 శాతం పెరుగుదల కనిపిస్తుం దన్నారు. ఇటీవల రెన్యూవబుల్ ఎనర్జీ కి ఎక్కువ అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి పెట్టుబడులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను చూసి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానిక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మన సంస్థ నుంచి కూడా 7 నుంచి 8 గిగా వాట్ల ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగుల తెలియజేసిన సమస్యలను పరిశీలిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని అంతేకాకుండా ప్రజలకు ఇంకా మెరుగైన విద్యుత్ సర్వీస్ లను అందించేందుకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను మా సమస్యలుగా భావించి ముందుకు తీసుకువెళ్లతామన్నారు.

ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ నేను సివిల్ సర్వీసు లోకి రాకుముందు వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో ఇంజనీర్ గా పనిచేసానన్నారు. నాకు విద్యుత్ ఇంజనీర్ల కష్టపడే తత్వం తెలుసని, ఇంజనీర్లు రాత్రింభవళ్లు కష్టపడి పనిచేస్తారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి తో మాట్లాడి రాబోయే రోజుల్లో ఇంజనీర్ల సంఖ్య పెంచుతామన్నారు. విద్యుత్ సంస్కరణల తరువాత విద్యుత్ ఇంజనీర్ల పాత్ర అద్వితీయంగా పెరిగిందన్నారు. ప్రతి షిఫ్ట్ లో ఇంజనీర్లు బాగా పనిచేస్తున్నారన్నారు. పవర్ సెక్టార్ లో వస్తున్న క్లీన్ ఎనర్జీ పాత్ర పై నేడు అందరూ చర్చిస్తున్నారని, దావోస్ లో కూడా ముఖ్యమంత్రితో ఎక్కువ మంది దీనిపైనే దృష్టి పెట్టినట్లు మనం చూడొచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్ కో ఎండీ కీర్తి చేకూరి, ఏపీఎస్ఈబీ నాయకులు శామ్యూల్, నాగప్రసాద్, రామారావు, గోపాలకృష్ణ, శైలేంద్ర, ఇంజనీర్లు, పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల విస్తరణ భూసేకరణ పనులను సకాలంలో పూర్తిచేస్తాం...

### - జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో ప్రధాన కార్యదర్శి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ రహదారుల ప్రాధాన్యతా రహదారుల నిర్మాణం మరియు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎ కొండూరు మండలం రామచంద్రపురం వద్ద రహదారి విస్తరణ అభివృద్ధికి భూమిని సేకరించి నిర్మాణపనులను సాధ్యమైనంత మేరకు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నందిగామ వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయడం జరిగిందని దానికి



అనుసంధానంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చాయని ప్రధాన కార్యదర్శికి తె లి పా ర ు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి జాతీయ రహదారికి ఇరువైపుల సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పనులకు సంబంధించి సంబంధిత నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించి పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్లో డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్ర శేఖర్, కలెక్టర్ కార్యాలయం భూ సేకరణ పర్యవేక్షకులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుకుచంద్రబాబు కృషితో పునర్జవం...!

### వైసీపీఅసత్యపచ్రారానికి నిధులుతో సమాధానం: ఎమ్మెల్యేపులివర్తి నాని...

ప్రజా భూమి, చంద్రగిరి:

విశాఖ ఉక్కుకు చంద్రబాబు నాయుడు కృషితో పునర్జీవం కలిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తున్నదని చేసిన అసత్య ప్రచారాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ధీటుగా, ఘాటుగా తిప్పి కొట్టారు. మంగళవారం మీడియా సమావేశంలో నాని మాట్లాడుతూ
చంద్రన్న చేపట్టిన హస్తిన పర్యటనలు సత్ఫలితాన్ని ఇచ్చాయని, అందులో భాగంగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో విశాఖ ఉక్కు పరిశ్రమకు జీవసత్వాలు నింపడానికి 11,440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ నిధుల విడుదలతో అసత్య ప్రచారాలను చేసిన వైసిపి నోళ్లు మూతలు పడ్డాయి అన్నారు.వైసిపి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టగలిగిందని ఆన్నారు. ఈ పరిణామం ఉత్తరాంధ్ర ప్రజలకే కాక, యావత్ ఆంధ్రప్రదేశ్ కేగొప్ప శుభవార్త అని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి అమోఘమని తెలిపారు.

**విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం?**

విశాఖ ఉక్కు ఎందుకు ముఖ్యం అన్న విషయాన్ని ఎంతో వివరంగా నాని తెలియజేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గుండె లాంటిదని, లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి ఆధారమన్నరు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖ ఉక్కే ప్రధాన బలం అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంకు విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పలుమార్లు హస్తినకు వెళ్లి తన పైన ఉన్న కేసులను ఎత్తివేయాలి అనే ప్రయత్నం చేసిన జగన్మోహన్ రెడ్డి తన చెంచాగాళ్లతో, పేటీఎం బ్యాచ్తో చంద్రన్న ఢిల్లీ పర్యటనలను నోటికొచ్చినట్లు విమర్శింపజేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు తరచుగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపి విశాఖ ఉక్కు సమస్యను ప్రస్తావిస్తూ వచ్చారని, అది నేడు నిధుల విడుదలకు ముఖ్య కారణమయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కలిగి ఉండటం, కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా విశాఖ ఉక్కును కాపాడుకునే అనుకూల వాతావరణాన్ని ఏర్పరచగలిగారని చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు గళంగా మారటం, చంద్రన్న దీక్ష దానికి తోడవటంతో నిధుల విడుదల కావటం జరిగిందన్నారు. . రాష్ట్రానికి జరుగుతున్న మంచిని చూసి సంతోషించాలే కానీ ఓర్వలేని కుబుద్ధితో ఆవాకులు చావాకులు పేలటం ప్రజలు సహించరని వైసీపీ పేటీఎం బ్యాచ్ తెలుసుకుంటే మంచిది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో విజ్ఞత కలిగిన వారని ప్రపంచమంతా మెచ్చుకుంటూ ఉంటే ఇక్కడ ఉన్న తాడేపల్లి చెంచా గాళ్లు అర్థం లేని మాటలు మాట్లాడటం సరికాదన్నారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి,తడికలపూడి.



ఏలూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తడికలపూడి గ్రామములో ఉన్న ఫైరింగ్ రేంజ్ లో జిల్లాలోని పోలీసు అధికారులు 2025 సంవత్సరంకు గాను ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ నేడు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని పిస్టల్ ద్వారా ఫైరింగ్ సాధన చేశారు.పోలీసు అధికారులు తమ విధుల్లో భాగముగా వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు.ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు.శాంతి భద్రతల పరి రక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్ల వేళలా సంసిద్ధులై ఉండాలన్నారు.ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీఅభినందించారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.సూర్య చంద్ర రావు , ఏ ఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్ ఎస్ శేఖర్ , డిఎస్పీలు డి శ్రావణ కుమార్ యుగంధర్ ,ఎం వెంకటేశ్వర్ రావు మరియు కె వి వి ఎన్ వి ప్రసాద్ , ఏఆర్డిఎస్పీ చంద్రశేఖర్ ఆర్ఐ పవన్‌కుమార్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు,జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కోడిపందాలు ఘర్షణపై డి.ఎస్.పి విచారణ

### అధిష్టానం దృష్టిలో పడటంతో ఎటు తేలని కేసు

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కోడి పందాలలో భాగంగా కామవరపుకోట మండలంలోని రామన్నపాలెం పంచాయతీ లోని మారుతి నగర్ లో జరిగిన ఘర్షణలు రాష్ట్ర రాజధాని అధిష్టానం దృష్టికి వెళ్లడంతో కేసు కొలిక్కి వచ్చే పరిస్థితి లేదు. ఒక పక్కన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశంతో పందాలు, మరో పక్కన కోర్టు ఆదేశాలు వెరసి కేసు మూటపిడి పడింది. దీంతో జంగారెడ్డిగూడెం డిఎస్పి మంగళవారం సంఘటన స్థలానికి చేరుకొని ఘర్షణ పై ఆరాదిశారు.రామన్నపాలెం పంచాయతీ మారుతినగర్ కోడి పందాల బరిలో సంక్రాంతి రోజు సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ నేపథ్యంలో పరస్పరం రెండు వర్గాలు కేసులు పెట్టుకున్నాయి. ఈ క్రమంలోనే ఈ రోజు బిరి వద్ద విచారణకు వచ్చిన జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు రవిచంద్ర తడికలపూడి ఎస్సై చెన్నారావుతో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఏది ఏమైనా ఘర్షణ మాత్రం రాష్ట్రస్థాయిలో కల్పించుకునే పరిస్థితి నెలకొంది.

## పశువుల రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాభూమి, ద్వారకాతిరుమల




ద్వారకాతిరుమల మండలం, తిమ్మాపురం గ్రామంలో పాలఉత్పత్తి దారుల సంక్షేమసంగం (విజయ డైరి)ఆధ్వర్యం లోబోనస్ పంపిణీ కార్యక్రమం సంఘం అధ్యక్షులు పాకలపాటి మధు బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పాలు పోసి రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయటం తో పాటు ,సంఘంకివచ్చిన ఆదాయాన్ని రైతులకుబోనస్ రూపం లోపంపిణీచేశారు, ఈ కార్య క్రమం లో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు, కొయ్యాలమూడి వెంకట సరిత ,మాజీ ఎంపీపీ యేపూరిదాలయ్య,మండల పార్టీ నాయకులు,పోలినశ్రీను , గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు , విజయ డెయిరీ మేనేజర్ మూర్తి , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వాహన చోధకులు ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ శాఖ ఉద్యోగి దిలీప్ కుమార్ మంగళవారం పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు .రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు. సెల్ ఫోన్లు లో మాట్లాడడం, మద్యం తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వసతి గృహాల యజమానులందరికీ సమావేశ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐలు పిఠాపురం టౌన్ లోని రాజా రాజేశ్వరి భవనంలో వసతి గృహాల (లాడ్జుల) యజమానులందరికీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మేము నిర్వహించేటువంటి వసతి గృహాల్లో భద్రత ఏర్పాట్లు నిమ్మితం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులును గుర్తించిన ఎడల పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, వసతి గృహానికి వచ్చిన ప్రతి వ్యక్తి యొక్క పూర్తి సమాచారం వారి రిజిస్టర్ నందు నమోదు చెయ్యాలని అది ప్రతి వసతి గృహాల యజమాని యొక్క బాధ్యత అని తెలిపినారు.అదేవిధంగా వారికి ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ వాటి నుండి ఏ విధంగా బయటపడాలని సూచనలను సలహాలు ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ టౌన్ ఎస్ఐ పోలీస్ సిబ్బంది,వసతి గృహాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ లో త్వరలో కేంద్రప్రభుత్వ హెల్త్ స్కీం పెన్షనర్ల కు ఆరోగ్య వెల్నెస్ సెంటర్ ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కేంద్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కాకినాడ ద్వారా గౌరవ పార్లమెంట్ సభ్యులు తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్ గారినికాకినాడలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కు ఇదివరలో కేంద్రప్రభుత్వ పెన్షనర్లు కలసి ఒక వినతిపత్రాన్ని సమర్పించిన విషయమై కలిశారు దానికి జవాబుగా ఎం.పి.ఉదయ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లానని త్వరలో సి.జీ. హెచ్.ఎస్. వెల్ నెస్ సెంటర్ కాకినాడ లో స్థాపించబడి వైద్యసౌకర్యాలు అందిస్తుందని అన్నారు. ఈ రోజు పోస్టల్ శాఖ వర్కింగ్ ఉద్యోగస్తులు కూడా వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సౌకర్యం వాల్లకికూడా వర్తిస్తుందని అన్నారు.ఎం.పి.నీ కలసినవారిలో కేంద్రప్రభుత్వ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.రంగయ్య,కార్యదర్శి సాయిరాం,చీఫ్ ఎడ్వైజర్ ఆర్.రవిశంకర్ పట్నాయక్, ఎడ్వైజెర్ వి.నరసింహా చార్యులు, డి.వీరభద్రరావు, పోస్టల్ డిపార్ట్ మెంట్‌రెగ్యులర్ వర్కింగ్ వుద్యోగులు యూనియన్ నాయకులు సాగర్, ప్రసాద రావు, యుగందర్, రాజేష్ లు ఎం.పి ఉదయ్ కి అయోధ్యరాముని చిత్రపటాన్ని బహూకరించారు మరియు వినతి పత్రాన్ని అందించారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో

### పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్క సీతమ్మ అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మ గారిని మా నాయకులు పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, కాకిలేటి బాబ్జి , అంకం ఓం , గంధం శ్రీని వాస్, సత్తి సోమరాజు,తుమ్మల పనీంద్ర, తుమ్మల మనోజ్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

### రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభకర్(బాబీ)

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారంగా నిలిచిన విశాఖ కర్మాగారం వేలదీ మంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందనీ కాకినాడ రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడనీ, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి రాష్ట్ర అభివృధి కి నిధులు సమకూరుస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశుక్ కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందనీ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమాన్నారు.

అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబే అని ,తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ)అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కరప మాజీ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, కముజు నెహ్రూ, గుడాల లోవరాజు, దాసరి దొరబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పారిశుధ్య నిర్వహణ పనులు పరిశీలించిన అదనపుకమిషనర్ కె.టి.సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ నగరంలో పారిశుధ్యం నిర్వహణపై నగరపాలక అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఒక పక్క కమిషనర్ తెల్లవారు జామునే పలు ప్రాంతాల్లో పర్యటిస్తుండగా.. అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ కూడా మరికొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణ పనులు పరిశీలిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆయన కాకినాడ నగరంలోని భానుగుడి చార్మినార్ సెంటర్, శ్రీనగర్, కొత్తపాకలు స్వర్ణాంధ్రకాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, డ్రెయిన్లు శుభ్రపరిచే పనులు పరిశీలించారు. పలుచోట్ల కనిపించిన చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.అన్న క్యాంటీన్ల పరిశీలించారు.

కాకినాడ నగరంలోని రామారావుపేట, సంతమార్కెట్ వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌లను మంగళవారం ఉదయం అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ పరిశీలించారు. ఉదయమే టిఫిన్ సరఫరా ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. అక్కడ పనిచేసే సిబ్బందికి పలు సూచనలు చేశారు. టిఫిన్, భోజనం ఎంతెంతమంది చేస్తున్నారు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్ల కొరత తీర్చాలి

### కాకినాడ సర్కిల్లో మేస్త్రీలను బదిలీ చేయాలి

### మెరుగైనపారిశుధ్యం కొరకై సర్కిల్లోఇన్చార్జిలను రద్దుచేసి పర్మినెంట్గా పోస్టులను భర్తీ చేయాలి

### పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలో సోమవారం రాత్రి పాత మున్సిపల్ కార్యాల యంలో వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ నగర కమిటీ నైట్ సానిటేషన్ వర్కర్ల సమావేశం కటారి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్ సిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా తయారైందని కాకినాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికులకు పనిముట్లు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. పనిముట్లు, రిక్షాల కొరత వల్ల పని కుంటి పడుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసలు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 3 నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపులో నిర్వహించాలని, రాత్రి సమయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు భద్రత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కరింగ్ రైన్ కోట్స్ మంజూరు చేయాలని, సీయల్స్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లో 14 సర్కులలో పనిచేస్తూ ఏళ్ల తరబడి పాతికపోయినా సర్కులలో మేస్త్రీలను తక్షణ మే బదిలీలు చేయాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ అనుచరులుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మెరుగైన పారిశుధ్యం కొరకు సర్కులలో ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్న వారిని తక్షణమే రద్దుచేసి పర్మినెంట్గా ఎంప్లాయ్ నియమించాలని ఆయన అన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు రిటైర్డ్ అయిన స్థానంలో లాభార్జన కొరకే ఇన్చార్జిలుగా నియమిస్తున్నారని ఒక్కొక్కరికి నాలుగైదు వార్డులు అప్పగిస్తున్నారని, పోస్ట్ ఒకచోట ఉంటే పని ఇంకోచోట నిర్వహిస్తున్నారని, పగలు ఒక చోట రాత్రి ఒక చోట డ్యూటీలు నిర్వహిస్తున్నారని, రిటైర్మెంట్ అయిన వారిని కొనసాగిస్తున్నారని, ప్రతి సర్కిల్లో అనుచరుల ద్వారా పనులు పురమాయిస్తున్నారని, అనుచరుల ఆట అరికట్టేందుకు ఇప్పటికైనా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ చొరవ చూపి ఇన్చార్జిను రద్దు చేయాలని, మేస్త్రులను బదిలీ చేయాలని, విజయవాడలో తుఫాను, వరదలు కారణంగా శానిటేషన్ చేయుటకు కాకినాడ నుండి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులకు అదనపు వేతనం మంజూరు చేస్తామని, రెండు జతలు బట్టలు అందజేస్తామని కార్మికులను మోసం చేసిన ఘనత కాకినాడ కార్పొరేషన్ అధికారుల కే దక్కుతుందన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తు ఉద్యమ కార్య చరణ చేపడతామని ప్రసాద్ అన్నారు.

ప్రజాభూమి

కాకినాడ

## యం పి యు పి పాఠశాల లో మహిళా అవగాహన సదస్సు సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అప్పలరాజు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం..




ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామలోయం పి యు పి పాఠశాల నందు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2025-26 లో భాగంగా మహిళా గ్రామ సభ నిర్వహించారు, గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన చేపట్టినఈ మహిళా గ్రామ సభకు టీడీపీ నేతలు బస్సా ప్రసాద్ మైరాల కనకరావు,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ తోట వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు. ప్రణాళిక,మహిళా స్నేహ పూర్వక గ్రామం, బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు..ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి వర్మ, విద్యా కమిటీ చైర్మన్ పంపన ప్రసాద్, మహిళా పోలీస్ మెర్సీ, అంజలి, సభ్యులు, ప్రజా ప్రతినిధులు,,సి. సి. వెలుగు సిబ్బంది, , గ్రామ సమైఖ్య సభ్యులు గ్రామ స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తూర్పులక్ష్మీపురం యం పి యు పి పాఠశాల లో గ్రామాపంచాయితీ 2025-26అభివృద్ధి ప్రణాళిక

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల నందు సర్పంచ్ వీరంరెడ్డి సత్యరాణి నాగభార్గవి అధ్యక్షతనగ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జిముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ రోసోర్స్ మేపింగ్ వేయడం, తడి చెత్త పొడి చెత్త వేసుకొనుటకు డస్ట్ బిన్స్ పంపిణీచేపట్టారు. ఈ సందర్భంగా యం పి పి గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ. తూర్పు లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. పంచాయతీ కార్యవర్గం సూచనలతో పారిశుధ్యం తదితర అంశాలపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. ఈ జీపీడీపీ గ్రామ సభలో సంకల్పంగా ఆరోగ్యవంతమైన గ్రామంముగా ఎంపిక చేసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఎం.పి.టి.సి ఇజనగిరి ప్రసాద్, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, పలువురు మండల స్థాయి అధికారులు పాలకవర్గ సభ్యులు రౌతు శ్రీనివాస్, నైనాళాశెట్టి బృహద్, చందక వీరలక్ష్మి, ముసురు పాము రాంబాబు, నాయకులు గంగిశెట్టి సత్యనారాయణ,వీరంరెడ్డి సర్వేశ్వరరావు, అంగన్వాడి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## బిక్షాటన చేసే వారికి ఆంధ్రా శబరిమలై ట్రస్ట్ అన్న వితరణ

ప్రజాభూమి శంఖవరం :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో బిక్షాటన చేసుకుంటున్న వారికి ఆంధ్రా శబరిమలై ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ భూపతి కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి అన్న వితరణ గావించారు. సిద్ధి పుణ్యక్షేత్రంగావెలుగొందుచున్న ఆంధ్రా శబరిమలై అయ్యప్పస్వామి వారి ఆలయంలో కార్తీక మాసం, ధనుర్మాసాలలోనిత్యాన్నదానం గావించినట్లు శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. భక్తుల ఆకలి దప్పికలు తీర్చిన ఆంధ్రా శబరిమలై అయ్యప్పస్వామి ఆశీస్సులతో బిక్షాటన చేసుకుంటున్న వారి ఆకలి తీర్చడం తనకు ఎంతోసంతృప్తినిస్తుందని శ్రీనివాసరావు గురుస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు రంగా వీరబాబు, బొండా సోమేశ్వరరావు, జెరాక్స్ జగదీష్, గ్రంది సత్తిబాబు, నేతి అయ్యప్ప తదితరులు పాల్గొని అన్న వితరణలో పాల్గొన్నారు.

## శ్రీపీఠికాపుర యోగా విద్యాపీఠం ఫిట్టనెస్ సెంటర్ ప్రారంభం





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో పుల్లయ్య కాలువ నందు జనసేన నాయకులు వనం వీరబాబు శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం %ఌ% ఫిట్టనెస్ సెంటర్ ప్రారంభించిన పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరానికి మనసుకి ఉత్తేజాన్ని కలిగించేది ఏదైనా ఉందంటే అది యోగా ఒకటేనని మనం ఎంత ఫిట్గా ఉంటే మన శరీరం మనసు మనం అంత ఫిట్గా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరవరపు సురేష్, కోఆపరేటివ్ వైస్ చైర్మన్ ట్రైల్స్ బాబి, మార్నిడి రంగబాబు,తెలగంశెట్టి వెంకటేశ్వరరావు,జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పశు వైద్య శిబిరాలు

ప్రజా భూమి జగ్గంపేట



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట పశువుల డాక్టర్ మరియు మల్లీశాల పశు వైద్యశాల డాక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జగ్గంపేట, మల్లిసాల, రాజపూడి గుర్రప్పాలెం రామవరం గ్రామాల్లో ఈ శిబిరాలను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ శిబిరాల్లో పశు వైద్య చికిత్సలు నట్టల నివారణ మందులు పంపిణీ గర్భకోశ వ్యాధులకు చికిత్స పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు కావున రైతు సోదరులందరూ పాల్గొని ఈ శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

## 'విశాఖ ఉక్కుఋఆంధ్రుల హక్కు"అని నినాదంకు 100 శాతం న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దశాబ్దాల కాలంగా మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ఉక్కు పరిశ్రమగా విశాఖ స్టీల్ ప్లాంట్ పేరుగాంచిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు . స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ అంతటి సామర్థ్యం గల ఈ పరిశ్రమ గత కొద్దికాలంగా ఆర్థిక సంక్షోభం తో కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆమె అన్నారు. ఈ పరిశ్రమను ప్రైవేటుపరం చేయాలని కొందరు ప్రయత్నిస్తుండగా, దాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని ఎందరో పోరాటం చేసారన్నారు .గత ప్రభుత్వం ఈ పరిశ్రమ ప్రైవేట్ పరం అయిపోతే, దాని ఆస్తుల అమ్ముకోవాలని చూసిందని ఆమె విమర్శించారు , గతం లో జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి తన కేసుల మాఫీ కోసమే మాట్లాడారు తప్పించి, ఏనాడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క నయా పైసా కూడా తీసుకు రాలేకపోయారని వ్యాఖ్యనించారు . అదే మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుంచి గత ఆరు నెలల్లో అనేక ప్రజా సేవ కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు. ఆలా ఎన్నో విజయాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఎన్నడూ లేని విధంగా, భారీ స్థాయిలో నిధులు రాబడుతుందన్నారు. ఎన్డీఏ కూటమి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరిగెత్తేలా చేస్తుందని వివరించారు. ఆంధ్రుల ఆత్మ అభిమానమే ప్రధాన లక్ష్యంగా పుట్టిన టిడిపి పార్టీ 1998 నుండి ఈ విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధి కోసం, సంరక్షణ కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ వచ్చిందన్నారు. నాడు ఎర్రన్నాయుడు పోరాట ఫలితంగా, నేడు మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పోరాటాల ఫలితంగా ఈ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం విడుదల చేసిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారములోకి వచ్చినప్పటి నుండి విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తుందని ఆమె తెలిపారు ఆయన కృషి ఫలితంగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ సుమారు 11,440 కోట్ల రూపాయల ప్యాకేజీని విశాఖ ఉక్కు కోసం కేటాయించిందన్నారు. ఆంధ్రుల హక్కునుఋవిశాఖ ఉక్కును కాపాడడంలో మా నాయకులు చంద్రబాబు నాయుడు ప్రయత్నం అనిర్వచనీయమైనదని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు . మన నాయకులు చంద్రబాబు ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నిరంతరం చేసే పోరాటం, శ్రమ ఫలితమే ఈనాటి కేంద్ర ప్రభుత్వం అనౌన్స్ చేసిన ఈ ప్యాకేజీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ కృషి ఫలితంగానే విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడు కోగలిగామని నేను నిస్సందేహంగా చెప్పగలన్నారు. ఈ సందర్భంగా మా నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, ఇతర పెద్దలకు మా నియోజవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పత్రికా ముఖంగా తెలిపారు.

## చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు కర్మాగారానికి ఆర్థిక భరోసా

### ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం.

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం



వేలది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ కి పునరుజ్జీవం పజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే మాజీ హెూం శాఖ మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి వస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తనే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసింది.

విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కూమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించింది. నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు గారి కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయం. 1994లో నష్టాల పేరుతో బీఐఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించింది. అందుకు ఎర్రెన్నాయుడు గారి నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ గారితో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్ కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ ను కూడా ఏర్పాటు చేశారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గట్టెక్కించారన్నారు .

## యువతకు కూటమి అగ్రతాంబూలం :బూత్ కమిటీ సమావేశంలో యనమల

ప్రజా భూమి తుని



త్వరలో జరుగనున్న పట్టభద్రుల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని తుని నుంచి భారీ ఆదిక్యత సాధించాలని ఆదిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు బూత్ కమిటీలకు దిశానిర్దేశం చేసారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నేతలు బూత్ కమిటి సభ్యులతో మండలి ఎన్నికలపై సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా బూత్ కమిటీలు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియపరచి చాలన్నారు. మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించేలా కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్,గాడి రాజబాబు,యనమల లచ్చబాబు ,చిటికెల శ్రీనివాసరావు, సామినీడి కృష్ణార్జున రావు,లంక సునీల్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, అరిగేల నరసింహా మూర్తి,తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఉచిత పశు ఆరోగ్య శాఖ శిబిరాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.భోగాపురం గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు పశు ఆరోగ్య శిబిరాలు క్యాంపెను పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు క్యాంపెను పిఠాపురం నియోజకవర్గం ఉన్న అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ దీని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పశు ఆరోగ్య డాక్టర్ పి.బి.రంజిత్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు పది రోజులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వివిధ గ్రామాల్లో ఈ పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రతి జంతువుకి క్షుణ్ణంగా పరీక్షించి వాటి యొక్క ఆరోగ్య పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని,ఇందులో భాగంగా టీమ్ 1,టీమ్ 2 పశువైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోదావరి ఈస్ట్రన్ అండ్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురారి శెట్టి సునీల్ కుమార్ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు,ఎ.డి డా టీ.ఎస్.రమేష్ చంద్ర,సర్పంచ్,ఎంపీటీసీ మరియు మండలానికి సంబంధించిన వెటర్నరీ డాక్టర్స్ గ్రామ ప్రజలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### టిడిపి యువ నాయకుడు జాస్తి వసంత్.

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మురారి గ్రామం లో ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ప్రారంభించారు. ఈ ఉచిత శిబిరంలో గొర్రెలకు, మేకలకు, లేక దూడలకు, ఆవులకు, గేదెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. 15 పాడి పశువులకు గర్భకోస వ్యాధుల నివారణకు చికిత్స అందించారు. పశు వైద్యాధికారి ప్రగడ శ్రీనివాస్ మాట్లాడుతూ పశుపోచకులకు ,రైతులకు సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పత్తి పెంచడం వ్యాధుల నివారణకు సూచనలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉండవల్లి బుల్లి రాజు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ )

ప్రజాభూమి శంఖవరం :



సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ) అన్నారు. శంఖవరం మండలంలోని 22మంది జర్నలిస్టులకు 15లక్షల భీమా సదుపాయానికి నగదు అందించిన ఆయన మంగళవారం నాడు కత్తిపూడి జేడి ఫంక్షన్ హాలులో జరిగిన ఈసమావేశంలో ఆయన మాట్లా దుతూ ప్రతి ఏటా జర్నలిస్టులకు భీమా సదుపాయానికి అవసరమైన నగదును తాను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సభ్యులకు భీమా కార్డులను అందజేయడం జరిగింది. అంతకుముందు ఈ శంఖవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కేళంగి హరినాథ్, గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రేలంగి దొరబాబు బాబీని ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దాసరి శ్రీనివాసరావు, నెల్లిపూడి కృష్ణ, ఈగల రవి, వై, వెంకట్రావు, దూది సూర్య, తాతాజీ, రామారావు, గోవింద్, రామకృష్ణ, రమణ, అపురూప్, చంద్రరావు, నాగేశ్వరరావు, సూర్య పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి గుర్తింపు కోసం ఇంటింటా సర్వే....!

## కుష్టి వ్యాధి నిర్మూలన గోడపత్రిక ఆవిష్కరణ.- 20 నుంచి ఫిబ్రవరి 2 వరకూ సర్వే.

ప్రజాభూమి, రామచంద్రపురం.




లెప్రసీ కేసులు గుర్తింపు కోనందేశవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటా సర్వేలో ప్రతి ఒక్కరు న వా క రిం చా ల ని కోనసీమ జిల్లా డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ మాధవరపు వెంకటేశ్వర్లు కోరారు .ఆయన ఆధ్వర్యంలో లెప్రసీ కేసు డిటెక్షన్ కార్యక్రమం రామచంద్రపురంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడుచే కుష్టి వ్యాధి నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు అనంతరం,కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ,వ్యాధి వచ్చిన తర్వాత ఏ విధంగా ఉండాలి అనే విషయాలు వివరించారు. అదేవిధంగా ప్రజలంతా ఈ నెల 20వ తారీకు నుండి వచ్చేనెల రెండవ తారీకు వరకు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహిస్తారు ఈ సర్వేలో ఎవరికైనా ఒంటిమీద ఏ విధమైన మచ్చలు ఉన్నా ఆరోగ్య సిబ్బందికి సహకరించి చూపించి అవసరమైన మందులు వాడాలని చూచించారు.అదేవిధంగా రామచంద్రపురం పట్టణంతో పాటు రాష్ట్రాన్ని దేశాన్ని కూడా కుష్టు రహిత సమాజంగా తీర్చించడంలో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం ముచ్చిమిల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివారెడ్డి, కోట హరిజన పేట పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధీర్ , నోడల్ పర్సన్ చిక్కాల సూర్యారావు హెల్త్ సూపర్వైజర్ బేబీ రాణి , రిటైర్డ్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గొల్లపల్లి కృష్ణ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు గొల్లపాలెం చౌదరి ఇంటి వద్ద మెగా రక్తదాన శిబిరం...!

## ముఖ్య అతిథిగా రానున్న మంత్రి సుభాష్.

ప్రజాభూమి, రామచంద్రపురం.



ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ , మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ 42వ పుట్టినరోజు పురస్కరించుకుని సీనియర్ టిడిపి నేత డా .చుంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలోమెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు మంగళవారం వీర్రాజు చౌదరి ఈవిషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా రక్తం శిబిరానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి రానున్నట్లు తెలిపారు. శిబిరం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతుందని చౌదరి పేర్కొన్నారు. అలాగే ఇక్కడ మెడికల్ క్యాంపు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కొంగోడు రోడ్ లో గల గొల్లపాలెం గ్రామంలో తన స్వగ్రామం వద్ద నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాలకు కాజులూరు బిజెపి శ్రేణులు హర్షం

ప్రజాభూమి,కాజులూరు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు అడబాల సత్యనారాయణకు కాజులూరు బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ బిజెపి సీనియర్ నేతగా బిజెపి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసేన డైనమిక్ బిజెపి నేత అడబాల సత్యనారాయణ జిల్లా బిజెపి అధ్యక్షులుగా నూతనంగానికైన శుభ సందర్భంగా హర్షం వ్యక్తంచేశారు ఆయనకు ఈసందర్భంగా శివాజీ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మాజీ మండల బిజెపి అధ్యక్షులు సలాది వీరబాబు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, జగన్నాదగిరి ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మి, నిమ్మన రాజేష్, పోలిశెట్టి శ్రీనివాసు ,దేవు పట్టాభి తదితర కాజులూరు మండల బిజెపి శ్రేణులు సందర్భంగా హర్షం వ్యక్తం చేసి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోదారి గట్టు మీద జాతీయ రహదారి భద్రత మహోత్సవ అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ సూచనల మేరకు రాజ మహేంద్రవరం గోదావరి గట్టున గల పి.వి.నరసిం హరావు పార్కు ఎదురుగా రవాణా మరియు రవాణేతర వాహన యజమానులు / డ్రైవర్లకు మరియు ప్రజలకు రోడ్డు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించి వివిధ రకముల ఆటోలు మరియు వివిధ రకముల వాహనములపై రోడ్డు భద్రతను సూచించు పోస్టర్లు అతికించినారు.ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి, హెచ్, సంపత్ కుమార్, ఎమ్, రవికుమార్, జి. రాంనారాయన్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె. చైతన్య సుమా , పి. వి. వి. సాయి కుమార్, వాహనదారులు హాజరయ్యారు.

# కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా బిందు మాధవన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లా పోలీసు సూపర్డెంట్ల సాధారణ బదిలీలలో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో నూతనముగా కాకినాడ జిల్లా ఎస్పీగా బిందు మాధవ్ నియమితులైయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం నుండి బదిలీ ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా బదిలీపై వస్తున్న బిందు మాధవ్ త్వరలో పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

# రాష్ట్రంలో నూతన విద్యా విధానం పై ప్రాంతీయ సదస్సు లో మేధోమథనం

**విద్యార్థుల్లో సృజనాత్మకత జోడించే సంస్కరణల దిశగా అడుగులు**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో మానవ వనరులు అధికారులు, హెచ్ ఎం లతో సమావేశం**

**హాజరైన తూర్పు, కోనసీమ, కాకినాడ జిల్లా కలెక్టర్లు విజయ రామరాజు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్రంలో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఫలవంతమయ్యే సూచనలతో ముందుకు రావాలని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ రామరాజు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో పాఠశాలల బలోపేతం అంశం పై రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ అధికారులు, ఎంఈవో లు, హెచ్ ఎం లతో జోనల్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్ లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్. షాన్ మోహన్, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి. నాగమణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల క్లస్టర్ స్థాయి మానవ వనరుల అధికారులకు శిక్షణతో కూడిన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం గా మానవ వనరులు విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గం తో అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలను చేపట్టా మన్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 6, 7, 8 విద్యార్థులు వున్న చోట ఉన్నత పాఠశాలను ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా వుండాలన్నారు. ఈ మేరకు ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరం అన్నారు. అందుకు అనుగుణంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇప్పటికే తల్లిదండ్రుల కమిటీ (పీఎంసీ)ల అభిప్రాయాలు సేకరించామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో మోడల్ ప్రాథమిక పాఠశాలను గుర్తించడానికి పాఠశాలల పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు, క్లస్టర్ స్థాయి మరియు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.

మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ మరియు విద్య సజావుగా ఉండేలా, ఉమ్మడి అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం గాని లేదా సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం, ఆమేరకు సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యా విధానం మరింత సమర్థవంతంగా, పటిష్ట స్థితిలో ఉంచేలా ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గా ఆయన పేర్కొన్నారు.ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్ లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్. షాన్ మోహన్, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి. నాగమణి , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తూర్పు గోదావరి, కాకినాడ, బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రంపచోడవరం రెవిన్యూ డివిజన్ విద్యా శాఖ అధికారులు, డిప్యూటి డి ఈ వో లు, ఎంఈవో లు, హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# ఉండూరులో పశు ఆరోగ్య శిబిరం....!లేగ దూడల ప్రదర్శన

## ఉచితంగా మందులు పంపండి

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామంలో నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన, పశు ఆరోగ్య శిబిరంలో పశువర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ చిగురుపాటి , రామలక్ష్మి ,పశు ఆరోగ్య శిబిరం స్పెషలాఫీసర్ డాక్టర్ కే .రాధాకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె వెంకట్రావు రామచంద్రపురం ఏడి డాక్టర్ ఓ రామకృష్ణ అధ్యక్షతన శిబిరం ప్రారంభించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్పెషలాఫీసర్ డాక్టర్ కే .రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధానమంత్రి పశు కిసాన్ కార్డుల ప్రాముఖ్యత , పశుగ్రాసాల ప్రాముఖ్యత పశు ఆరోగ్య శిబిరాల ఉద్దేశము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు చేపడుతుందని కావున పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం కోవాలని కోరారు .శిబిరంలో 32 మంది పాడి రైతులకు చెందిన 38 లేక దూడలు ప్రదకు వచ్చాయి .ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆర్థిక సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యం లో 20,వేల రూపాయలు విలువ గల డి వార్మింగ్ కాలుష్యం , పాడి రైతులకు పాల కేనులు అందజేశారు .ఈ కార్యక్రమంలో వెల్ల నీటి సంఘం అధ్యక్షులు చిగురుపాటి సాయిరాం మండల పశువైద్యాధికారి ఎం. కృష్ణార్జున, కోటిపల్లి డాక్టర్ సంయుక్త, పేకేరు డాక్టర్ జి. సురేష్ బాబు, డాక్టర్ విజయ దుర్గ ,కే గంగవరం డాక్టర్ బావన జ్యోతి , పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ కే. కళ్యాణి ,తోట నవీన్ , పశు వైద్య సిబ్బంది, పశు వైద్య సహాయకులు, గోపాలమిత్ర సిబ్బంది ,పాడి రైతులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఐసిఏఆర్ -సిటిఆర్ఐ నుండి .(జాతీయవాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ) గా అవతరించిన వేళ

## ఐసిఏఆర్-ఎన్.ఐ.ఆర్.సి.ఎ అవతరణ దినోత్సవ వేడుక,

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఎన్.ఐ.ఆర్.సి.ఎ., రాజమండ్రి లో మంగళవారం ఘనంగా నిర్వహింపబడినది. ఐసిఏఆర్ - ఎన్.ఐ.ఆర్. సి.ఎ అవతరణ దినోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఐసిఏఆర్ - ఎన్.ఐ.ఆర్.సి.ఎ, లోగో మరియు ఐసిఏఆర్ - ఎన్.ఐ.ఆర్.సి.ఎ భవన సముదాయం పేరును ఆవిష్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఐ సి ఆర్ ఎన్ ఐ ఆర్ సి ఏ ద్వారా భారత రైతాంగం భవిష్యత్తులో ఎంతో లబ్ధి పొందగలరని అన్నారు. గత 75 సంవత్సరాలుగా సిటిఆర్ఐ పొగాకు రైతుల ఆర్థిక జీవన స్థితి గతులను మెరుగు పరచడానికి విశేషంగా కృషి చేసిందని, ఇప్పుడు ఈ సంస్థ పరిధిని పెంచుతూ పొగాకుతో పాటు అదనంగా పసుపు, మిరప, ఆముదం, అశ్వగంధ పంటలను చేర్చడం, ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వాణిజ్య వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాలు పెంచే దిశగా ఎన్.ఐ.ఆర్.సి.ఎ గా రూపాంతరం చెందడం ఎంతో హర్షదాయకమని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గత 10 సంవత్సరాలుగా రైతుల ఆదాయం రెట్టింపు దిశగా, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, వ్యవసాయాన్ని వాణిజ్యంగా తీర్చిదిద్ది, దిగుమతులను తగ్గించుకోవాలని కృషి చేస్తున్నామన్నారు. ఐ సి ఏ ఆర్ ఎన్ ఐ ఆర్ సి ఏ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ తపన, కృషితో ఎన్.ఐ.ఆర్. సి.ఏ గా అవతరించడం చాలా అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో వాణిజ్య వ్యవసాయానికి, దేశంలోనే అగ్రగామి పరిశోధనా సంస్థగా అవతరించి, రైతులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిధుల ద్వారా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.

డాక్టర్ మాగంటి శేషు మాధవ్, డైరెక్టర్ ఐ సి ఏ ఆర్-ఎన్ ఐ ఆర్ సి ఏ స్వాగతం ఉపన్యాసం చేస్తూ రూపాంతరం చెందవలసిన ఆవశ్యకత, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికా మొదలైన అంశాలను ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. 1945లో భారతదేశంలో ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీ స్థాపించబడి, 1947లో సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ గా పేరుపొంది, తదనంతరం 1965లో భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో సిటిఆర్ఐ తీసుకురాబడింది. ఆరు పరిశోధనా కేంద్రాలు, ఆల్ ఇండియా నెట్వర్క్ ప్రాజెక్ట్ మరియు రెండు కృషి విజ్ఞాన కేంద్రాలు ఐసిఏఆర్-సిటిఆర్ఐ నిర్వహణలో పనిచేస్తున్నాయని తెలిపారు.

ఏడు దశాబ్దాల నుండి పొగాకు పంట పరిశోధనలో కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ అత్యుత్తమ శిఖరాలను అధిరోహించి, జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ గా మారుతున్న వేళ, డా. టి ఆర్ శర్మ , డిప్యూటీ డైరెక్టర్ జనరల్ న్యూ ఢిల్లీ హర్షం వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో, పొంతలలో జన్యు వనరులు, జన్యు సంపద కీలకమని, వాటి లభ్యత పై పరిశోధన, ప్రాథమిక శాస్త్రీయ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత వాణిజ్య పంటలలో వోలటైల్ పదార్థాలపై ప్రధానంగా ద్రుష్టి సారించి, పరిశోధనలు చేపట్టాలని సూచించారు. పొగాకు, పసుపు, మిరప, అశ్వగంధ, మరియు ఆముదం పంటలపై పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణ దిశలో రైతుల ప్రయోజనార్థం శాస్త్రవేత్తల బృందం పనిచేయాలని కోరారు.

డా. టి.ఆర్. శర్మ , ఐసిఏఆర్-ఎన్.ఐ.ఆర్.సి.ఎ లోని జీనోమ్ ఎడిటింగ్ ప్రయోగ్యశాలను ప్రారంభించారు. గ్రీన్ హౌస్ లోని జీనోమ్ ఎడిటింగ్ ద్వారా ఉద్భవించిన పొగాకు మొక్కలను పరిశీలించారు. కృషి విజ్ఞాన కేంద్రం, కలవచర్ల వారి కొబ్బరి పీచు డోర్ మేట్స్, జ్యూట్ క్లాత్ బ్యాగులు, అరటి నార ఉత్పత్తులు, మరియు ఏపీసీఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) వారి పలు సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన కూడా తిలకించారు.మాజీ ఎమ్మెల్సీ మరియు బిజెపి కార్యనిర్వహక సభ్యులు

సోము వీర్రాజు, సభను ఉద్దేశించి మాట్లాడుతూ, పొగాకు రైతుగా తనకు ఐసిఏఆర్-సిటిఆర్ఐ తో ఎంతో అనుబంధం ఉందని, నాణ్యమైన విత్తనాన్ని రైతాంగానికి అందిస్తూ ఏడు దశాబ్దాలుగా రైతు సేవలో కృషి చేసిందని తెలిపారు. రానున్న కాలంలో భారత దేశంలో ఎన్ ఐ ఆర్ సి ఏ అత్యుత్తమ సంస్థగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ షేక్ ఎన్. మీరా, డైరెక్టర్, , హైదరాబాద్ మాట్లాడుతూ, ఐసిఏఆర్%-%ఎన్.ఐ.ఆర్.సి.ఎ. భవిష్యత్తు అవసరాల కోసం పొగాకు, పసుపు, మిరప, అశ్వగంధ, మరియు ఆముదం పంటల వాణిజ్య అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు బ్లాక్ చైన్ సాంకేతికలను ఉపయోగించుకొని, వినూత్నమైన




మరియు రైతు ప్రయోజనార్థంగా ఉండాలని, ఎన్.ఐ.ఆర్.సి.ఎ భారతదేశంలో అత్యుత్తమ సంస్థగా నిలుస్తుందని ఆశించారు. ఐసిఏఆర్%-%ఎన్.ఐ.ఆర్.సి.ఎ. అవతరణ దినోత్సవ సందర్భంగా వేదిక అలంకరించిన గౌరవ మరియు విశిష్ట అతిథుల ద్వారా సాంకేతిక ప్రచురణను విడుదల చేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ పూర్వపు డైరెక్టర్ (యాక్టింగ్) డా. టి. జి. కె. మూర్తి, డా. యు. శ్రీధర్, ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్, క్రాప్ ప్రొటెక్షన్, వై. సోము నాయుడు, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ రైతు ప్రతినిధులు శ్రీ గద్దె శేషగిరిరావు మరియు పొగాకు బోర్డు మేనేజర్ శ్రీ దామోదర్, ఐ. టి. సి. చీఫ్ మేనేజర్, డా. బి. ఎస్. ఆర్. రెడ్డి ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, డైరెక్టర్ డాక్టర్. మాగంటి శేషు మాధవ్ నేతృత్వంలో ఐసిఏఆర్-ఎన్.ఐ.ఆర్.సి.ఎ. మరియు శాస్త్రవేత్తల బృందం పరిశోధనలలో ముందంజలో ఉండగలదని ఆకాంక్షించారు.

ఐసిఏఆర్-ఎన్.ఐ.ఆర్.సి.ఎ. అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పొగాకు, పసుపు, అశ్వగంధ, ఆముదం, పంట సాగు రైతులు, తమిళనాడు రాష్ట్ర అశ్వగంధ రైతులు, ఏపీసీఎంఎఫ్ ప్రకృతి వ్యవసాయ రైతులు, స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు, స్టేక్ హోల్డర్స్, కంపెనీ ప్రతినిధులు మరియు ఐసిఏఆర్ సంస్థల శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన శాఖ పంటల ప్రతినిధులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది పాల్గొన్నారు.

అవతరణ దినోత్సవ సందర్భంగా ఐసిఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సస్ ), పంటల విభాగం, న్యూ ఢిల్లీ డా. టి.ఆర్. శర్మ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. భూపతి రాజు శ్రీనివాస వర్మ, కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి, ముఖ్య అతిథిగా విచ్చేయగా, సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ మరియు బిజెపి కార్యనిర్వాహక సభ్యులు, చిడిపోతు యశ్వంత్ కుమార్, చైర్మన్, పొగాకు బోర్డు, గుంటూరు, డాక్టర్ షైక్ ఎన్. మీరా, డైరెక్టర్, హైదరాబాద్, డాక్టర్ మాగంటి శేషు మాధవ్, డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.సి.ఏ వేదికను అలంకరించారు. డాక్టర్ కే. సరళ, హెడ్, వందన సమర్పణ మరియు జాతీయగీతంతో అవతరణ దినోత్సవం వేడుక ఘనంగా ముగిసింది.

# ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## వైద్య విద్యార్థిని హత్యాచార కేసులో నిందుతుడికి తగిన శిక్ష

### - హర్షం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



కోల్ కత్తా లో వైద్యురాలిపై జరిపిన హత్యా చారం, హత్య కేసులో నిందుతుడికి యావజ్జీవ శిక్ష విధించబడం పై జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది ఆగస్టు 9వ తేదీన ఆర్ జీ ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య కళాశాల వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమిత హత్యాచారం, హత్య చేయబడిన విషయం ప్రజలకు బాధ కలిగించిందన్నారు. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్ కి యావజ్జీవ శిక్షను న్యాయ స్థానం ఖరారు చేయడం వల్ల మహిళలు, చిన్న పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, హత్యాచారం చేసే వారికి గుణపాటం అవుతుందని చెప్పారు. నేరస్తులు తప్పు చేయాలంటే భయపడే శిక్షలు ఉండాలని కోరారు. ఇలాంటి కఠినమైన చట్టాలను అమలు చేయడం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని చెప్పారు. నిందుతుడు సంజయ్ రాయ్ జైలులో బ్రతికినంత కాలం ప్రచ్చాతాప పడుతూ బతకాలని, డాక్టర్ మౌమిత ఆత్మకు శాంతి కలగాలని దాసరి రవిశంకర్ తెలిపారు.

## పారిశుధ్యం విషయంలో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పారిశుధ్యం విషయంలో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని కమిషనర్ వి.మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఆయన పట్టణ పర్యటనలో భాగంగా వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఇంటింటి చెత్త సేకరణ గురించి క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలయ్యే విధానాన్ని గురించి సూచనలిచ్చారు. స్థానిక వసంతపేట మరియు నేతాజీ నగర్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. బంగారయ్య కొట్టాల నందు వున్న చెత్త పాయింట్ ను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు
ఎం గోవింద రెడ్డి, యస్ నూర్ బాషా పాల్గొన్నారు.

## మరమ్మత్తుల కారణంగా నేటి నుంచి రెండు రోజులకొకసారి నీటి సరఫరా

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

పైప్ లైన్ మరమ్మత్తుల నేపథ్యంలో నేటి నుంచి 25వ తేదీ వరకు పట్టణంలో రెండు రోజులకొకసారి నీటి సరఫరా వుంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమృత్ పథకం క్రింద పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధర్వములో మేజర్స్ మేఘా ఇంజనీరింగ్ వర్క్స్ వారు ఏర్పాటు చేసిన 900ఎంఎం డయా పంపింగ్ లైన్ జమ్మలమడుగు రోడ్ నందలి ధర్మాపురం గ్రామ పొలాల వద్ద ఎక్కువగా లీకు వస్తున్న నేపథ్యంలో, లీకేజీ అరికట్టుటకు పంపింగ్ నిలిపివేస్తున్నామని, కావున నేటి నుండి లీకేజీ అరికట్టే పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో 25వ తేదీ వరకు పట్టణంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు నీటిసరఫరా రోజు మార్చి రోజు అనగా రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. కావున ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

## గోపవరంలో వాగ్దేవి కళాశాల వారి ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలో వున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అభిష్ట ఇన్ఫ్రా డైరెక్టర్ మెట్టుపల్లి అనురాధ సహకారంతో గోపరవరం గ్రామంలోని ఎంపియుపి ప్రభుత్వ పాఠశాల నందు ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసి, సుమారు 60 మందికి పైగా ఉచితంగా మందులు, చుక్కల మందులు అందించారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధులుగా కంటి డాక్టర్ ఎం.ఎస్. తేజ, టిడిపి నాయకులు బసిరెడ్డి మధుసూధన్ రెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ జి .పి.దస్తగిరి పాల్గొన్నారు. కంటి డాక్టర్ ఎం. ఎస్. తేజ శిబిరానికి వచ్చిన ప్రతి వారని క్షుణ్ణంగా పరీక్షించి ఆవరసరమైన మందులను మరియు చుక్కల మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి ఎన్.ఎస్. ఎస్ ఆఫీసర్లు జి. రామాంజనేయ రెడ్డి, ఎం. శ్రీనివాసులు, 50 మంది ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు పాల్గొని ఉచితముగా వైద్య శిబిరాన్ని జయప్రదం చెయ్యడమే కాకుండా, పరిసలరాలను శుభ్రం చేసి స్వచ్ఛభారత్ ప్రోగ్రాం ను కూడా చేశారు.

## త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా గ్రామోత్సవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో మంగవారం త్యాగరాజస్వామి ఆరాధనా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. త్యాగరాజస్వామి చిత్రపటానికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి రథంపై స్వామివారి చిత్రపటాన్ని కొలువు దీర్చి పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, బాణసంచా పేళుల్ల మధ్య అట్టహాసంగా ఈ వేడుకలను నిర్వహించారు. దారివెంబడి భక్తులు కొబ్బరి కాయలు కొట్టారు. నిర్వాహకులు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గత రెండేఏళ్లుగా త్యాగరాజ స్వామి ఆరాధనా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నాయీబ్రాహ్మణులు తెలిపారు. కార్యక్రమంలో పట్టణంతో పాటు పరిస గ్రామాలకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయిబ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు ఫర్టిలైజర్స్ యజమానులు నాణ్యమైన మందులు అందించాలి

## దెబ్బతిన్న పంటను పరిశీలించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల( సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం అహోబిలం గ్రామంలో రైతు కేసం మహేశ్వర్ రెడ్డి పొలంలో సాగు చేసి దెబ్బతిన్న నువ్వుల పంటను మంగళవారం ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి అధికారులతో కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మహేశ్వర్ రెడ్డితో పంట ఎలా దెబ్బతిన్నదో వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడు తూ నువ్వుల పంట దెబ్బతిన్న రైతుకు పంట నష్టపరిహారం కంపెనీ వారితో మాట్లాడి ఇప్పించా లన్నారు . ఎరువుల దుకాణ యజమానులు రైతులకు నాణ్యమైన క్రిమిసంహారకమందులు విక్రయించాలన్నారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి పంట పండక పోతే రైతు అప్పుల పాలవుతారన్నా రు. అధికారులు లోపం ఎవరిదో గ్రహించి దుకాణ యజమానితో నష్టపరిహారం ఇప్పించేలా చూడాల న్నారు.ఈ కార్యక్రమంలో వైకాపానాయకులు , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు

## ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి విన్నతుల వెల్లువ

ప్రజాభూమి, పులివెందుల



ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమిప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ఇంతవరకు నెరవేర్చ లేదన్నారు. ఉద్యోగాలు లేక యువత ఖాళీగా ఉన్నారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి నాయకులు రెడ్ బుక్ రాజ్యాంగం నడివించేందుకే వారి సమయాన్ని కేటాయిస్తున్నార న్నారు. అనంతరం ఆయన వారు ఇచ్చిన వినతులను స్వీకరించి వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు.

## సుధా థియేటర్ లో డాకూ మహారాజ్ విజయోత్సవ వేడుకలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



హిందూపురం శాసనసభ్యులు, నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలై సంచలన విజయం నమోదు చేయడమే కాకుండా కేవలం 8 రోజుల వ్యవధిలో రు.50 లక్షల గ్రాస్ కలెక్షన్లను కొల్లగొట్టడం, ప్రొద్దుటూరు చలనచిత్ర చరిత్రలో వరుసగా నాలుగు చలనచిత్రాలు అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలు 50 లక్షలు గ్రాస్ కలెక్షన్లు గల ఏకైక సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ అని మంగళవారం స్థానిక సుధ థియేటర్లో కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మల్లిగేలి మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బాలయ్య డాక్టర్ మచ్చా నాగభూషణం డాకు మహారాజ్ వేషధారణలో, థియేటర్ నిర్వాహకులు శ్రీరామ్ ధరణికి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, థియేటర్ సిబ్బందికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోవింద్ కవ్వం సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రాము ననాయుడు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, సీనియర్ నందమూరి అభిమానులు సింహా శేఖర్ యాదవ్, కందుల నరసింహా రెడ్డి, తోట చంద్రశేఖర్, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు నాసారి హరీష్, సుబ్బు, బాష, శీలా బాపూజీ, మల్లి, సురేష్, రవి, బాలు, చాంద్ బాష, కుళాయప్ప, జి.విమల్, గురుప్రసాద్, యస్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు నరికివేత చోద్యం చూస్తున్న రోడ్డు భవనాల శాఖ అధికారులు

### ప్రజలకు ప్రమాదాలకు స్వాగతిస్తున్న విద్యుత్ స్తంభాలు :సిపిఐ మండిపాటు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రజలకు రోజురోజుకు నరకాన్ని తల పించేలా రహదారులు మారాయని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యు లుకేశవ, చెన్నయ్య, సునీల్, పీరయ్యలు పేర్కొన్నారు. సీపీఐ వారి బృందంతో పోరుమామిళ్ల నుండి బద్వేల్ కి వెళ్లే రోడ్డు పరిశీలిం చారు. ఈసంద ర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల నుండి బద్వేల్ వరకు, అలాగే నియోజకవర్గంలోని ప్రతి తారు రోడ్డు ఇరువైపులా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం కోసం, కాంట్రాక్టర్లు మాకు అనువుగా రోడ్డు వైపు పైన స్తంభా లు వేసుకుంటే ఎక్కువ మోతాదుల్లో డబ్బులు మిగులుతాయని, నియోజక వర్గం లోని రోడ్ల పైన నాటిన చెట్లను , ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేయడం, కూకటి వేళ్ల వరకు జెసిబి లతో తొలగించడం ఎంత వరకు సబబు అని వారు ఆవేదన మండిపడ్డారు.విద్యుత్ లైన్ లో ఏర్పాటు చేయడం కోసం చెట్లను నరకడం, తారు రోడ్డుపైన నాటడం కోసం టెండర్ లో పొందుపరిచారా , లేక ఆర్ అండ్ బి అధికారులు కళ్ళు ఉండి చూడ లేని గుడ్డివానిలా ఉన్నారా అంతుపట్టని అయోమయ పరిస్థితిలో ఉన్నాయన్నారు. రోడ్డుకు రెండు అడుగుల దూరంలో ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు చేస్తే, పశువుల కోసం గడ్డి లారీలు, ట్రాక్టర్లతో తీసుకెళ్లే టప్పుడు రోడ్డు సైడ్ దిగేం దుకు ఎలాంటి అవకాశం లేకపోవ డం, ఒకవేళ వెళితే ఆ విద్యుత్తు లైన్లో నుండి షార్ట్ సర్క్యూట్ మంటలు రావడం పశుగ్రాసం కాలిపోవ డం జరిగే పరిస్థితి, అలాగే బద్వేల్ లో సెంచరీ ఫ్యాక్టరీ కోసం ప్రతిరోజు వందల వాహనాలు మొద్దులతో వెళ్లడం ఎదుటి వాహనానికి సైడ్ ఇవ్వలేని పరిస్థితి నెల కొనడం జరిగింది కనుక ఉన్నత అధికారు లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని రోడ్డుకు చివరి భాగం ఒక పది అడుగుల దూరం లో లైన్లో ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు.

## డ్రైవర్లకు కంటిచూపు సక్రమంగా ఉండాలి

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించినడిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్

ప్రజాభూమి, పులివెందుల




36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా పులివెందుల మోటార్ వాహనాల కార్యాలయంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య కంటి పరీక్ష శిబిరాన్ని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు కంటిచూపు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకో వాలన్నారు. కంటి చూపు బాగుంటేనే రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కటి సక్రమంగా కనిపిస్తాయన్నారు. కంటి లో శుక్లాలు ఉంటే మసకగాకనిపిస్తా_యన్నారు. అలాంట ప్పుడు అనేక ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు బి.వి ప్రసాదు, వై ప్రసాద్, డాక్టర్ ఆంజనేయులు, ఆటో డ్రైవర్లు ,స్కూల్ బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ మనోహర్ రెడ్డి కి క్యాలెండర్లు, డైరీ అందజేసిన వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

ప్రజాభూమి, పులివెందుల



వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డైరీ , క్యాలెండర్లను పులివెందుల మునిసిపల్ ఇంచార్జి వైయస్.మనో హర్ రెడ్డి కి మంగళవారం ఆయన నివాసంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రణీత్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఉన్న అభిమానంతో వైయస్సార్సీపి 2025 క్యాలెండర్లను, డైరీలను తయారు చేయించడం జరిగిందన్నారు. ఈ డైరీ క్యాలెండర్లను ప్రతి ఒక్క నాయకునికి అందజేయ డం జరుగుతుందన్నారు.

## వేంపల్లి ఆర్టీసీ బస్టాండు ను ప్రారంభించాలి

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి ఆర్టీసీ బస్టాండు ను వెంటనే ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తులసి రెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలిం చారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి, చక్రాయపేట, వేముల, పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లి మండలాలకు వేంపల్లి కూడలి, వేంపల్లి బస్టాండు నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని, 2 కోట్ల 30 లక్షల రూపాయల ఖర్చుతో ఆర్టీసీ బస్టాండ్ సర్వాంగ సుందరంగా తయారయింది, పూర్తి అయిపోయి 3 నెలలు కావస్తున్నా ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదని అన్నారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని వెంటనే ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూస్తాం

### - సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి లోని పలు వీధులలొ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పర్యటించారు. స్థానిక శ్రీరామ నగర్, యానాది కాలనీ ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది తో కలిసి పర్యటించారు. శ్రీరామ్ నగర్ లో ఉన్న పైప్ లైన్ లికేజ్ , పారిశుద్ధ పనులను పరిశీలించారు. వెంటనే పైపు లీకేజీ పనులు, పారిశుద్ధ పనులను క్లియర్ చేయాలని, మురికి కాలువల్లో చెత్తాచెదారం తొలగించాలని పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ని ఆదేశించారు. కొన్ని ఏరియాలకు త్రాగునీటి కోసం కొత్త పైప్ లైన్ వేయాలని శ్రీరామ్ నగర్ వాసులు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సత్వరం కొత్త పైపులైను వేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## మరూరులో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



ప్రజాభూమి, రాప్తాడు:

మండల పరిధిలోని మరూరు గ్రామంలో స్థానిక అత్యధిక సీనియర్ నాయకుడు గోపాల్ సొంత నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లను ప్రారంభించామని తెలిపారు స్థానిక తెదేపా నాయకులు సొంత నిధులు వెచ్చించి వాటర్ ప్లాంట్ నిర్వహించడం సంతోషదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి , మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , కేశవ, సూరి , వెంకటేష్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరూరు ఊరిదేవరలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

### -భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు-గ్రామంలో సందడి వాతావరణం





ప్రజాభూమి, రాప్తాడు

రాప్తాడు మండలం మరూరు గ్రామంలో ఊరిదేవర కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే పరిటాల సునీతకు, శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని దేవతల ఆశీస్సులతో గ్రామస్తులంతా ఐక్యంగా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్తులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తర్వాత గ్రామస్తులతో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరించారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాకతో గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## పార్టీ విధేయుడికే బిజెపి జిల్లా పగ్గాలు

### -మరోసారి జిల్లా అధ్యక్షులుగా జిఎం శేఖర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మరోసారి జిఎం శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అధిష్టానం జిఎం శేఖర్ ను శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా నియమించింది. జిల్లా అధ్యక్ష స్థానం కోసం శేఖర్ తో పాటు బూదిలి సుదర్శన్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. దీనికి తోడు పార్టీ అధిష్టానం సైతం కార్యకర్తలు నుండి అభిప్రాయ సేకరణ చేశారు. సుదీర్ఘంగా పార్టీలో కొనసాగుతూ సామ్యుడిగా ముద్రపడిన జిఎం శేఖర్ వైపే రాష్ట్ర నాయకత్వం మొగ్గు చూపింది. దీనికి తోడు జిల్లాకు చెందిన మంత్రి అండదండలు సైతం జిఎం శేఖర్ కు ఉండడంతో ఆయన ఎంపిక కు మార్గం సుగమయింది. పార్టీలో అనేక సంస్థాగత పదవులలో కీలకంగా వ్యవహరించి నాయకులు, కార్యకర్తలను ఏకధాటిపై నడిపించడంలో శేఖర్ ఎంతో సమన్వయంతో వ్యవహరించినట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఓవైపు పార్టీ కార్యక్రమాలు మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిఎం శేఖర్ అన్ని వర్గాల మన్ననలు పొందారు. జిఎం శేఖర్ ను బిజెపి అధిష్టానం శ్రీ సత్య జిల్లా అధ్యక్షులుగా ప్రకటించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకుంది. కార్యకర్తలు, నాయకులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుతూ చిందులు తొక్కారు.

## లేపాక్షి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### రైతు సంఘం నాయకులు ఏవో కు వినతి.

ప్రజా భూమి, లేపాక్షి:




లేపాక్షి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు మండల వ్యవసాయ అధికారి శ్రీ లతకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహాదేవ్, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి మాట్లాడుతూ, ఈ ఏడాది మండలంలో అతివృష్టి, అనావృష్టి ఏర్పడిందన్నారు. దీంతో పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రధానంగా మొక్కజొన్న ,వేరుశనగ ,మిర్చి పంటలు సాగుతో రైతులు నష్టపోయారు అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు పంపాలని ఏవో ను వారు కోరారు. వెంటనే రైతుకు ఎకరాకు 20000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో విడతల వారీగా నిరసన దీక్షలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చలపతి, గంగప్ప, రంగప్ప లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మైదు గోళం లో రాగి పంట సాగు పై రైతులకు అవగాహన.

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి మండల పరిధిలోని మైదుగోళం ,మద్దిపి గ్రామాల్లో వ్యవసాయాధికారి శ్రీలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాగి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రాగి పంట సాగుకు అవసరమైన మెలకువలను వివరించారు. అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలను రైతులకు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాగి క్వింటాలు 4290 ప్రభుత్వం మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు. రాగి ఎంత పండినా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా మొక్కజొన్న ,రాగి పంటల్లో ఎరువుల యాజమాన్యాన్ని ఏ విధంగా వినియోగించాలో తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ మామిడి తోట పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ,పలువురు రైతులు పాల్గొన్నారు.

## రైతులే ప్రభుత్వానికి అండ

### రైతుల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి

### ట్రాన్స్ఫార్మర్ల పంపిణీలో ఎమ్మెల్యే బాలయ్య

ప్రజా భూమి, లేపాక్షి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులే ప్రభుత్వానికి అండగా నిలిచారని, వారి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షిలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ రైతులకు 23 ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అదేవిధంగా సబ్ స్టేషన్ ఆవరణలో సోలార్ ప్లాంట్ ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ హయాం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంద న్నారు.



గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు అభివృద్ధి చెందిన నాడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకోసమే నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల అభివృద్ధి లో భాగంగా 112 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు గా లేపాక్షి మండల రైతులకు 23 మందికి పంపిణీ చేయడం హర్షదాయక మన్నారు. రైతులు పంటలతో పాటు వ్యాపార రంగ పంటల ను కూడా వేసి లాభాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహమూర్తి, విద్యుత్ శాఖ అధికారి భూపతి , ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లలితమ్మ,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సిరివరం క్రిష్టప్ప, సూర్య ప్రకాష్ , మారుతి ప్రసాద్, రామాంజనమ్మ, చంద్రశేఖర్ గౌడ్, బయన్నపల్లి రవి, శివ శంకర్ గౌడ్, టీఎన్ఎస్ఎఫ్ అభి, ఎన్బికె మూర్తి, అశ్వర్థ, సర్పంచ్ సిద్ధార్థ, ఎంపీటీసీ గంగాధర్, నాగరాజు, నరసింహప్పలతోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## బుల్లెట్ పై బాలయ్య...!

### -రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలి

### -వాహన చోదలకు హెల్మెట్ ధరించాల్సిందే

### -కార్యకర్తల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుల్లెట్ నడిపి తనదైన సభలో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపారు. రెండు రోజుల పర్యటన వ్యక్తం ఇక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే మంగళవారం ప్రాంతీయ రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్నారు. స్థానిక గురునాథ్ సర్కిల్ నుండి ప్రారంభమైన రోడ్డు భద్రతా వారోత్సవాల ద్విచక్ర వాహనాల ర్యాలీలో ఎమ్మెల్యే బుల్లెట్ పై



హెల్మెట్ ధరించి పాల్గొనడం తో కార్యకర్తలు జై బాలయ్య జై జై బాలయ్య అంటూ పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ స్వయంగా బుల్లెట్ వాహనాన్ని నడుపుకుంటూ ముందుకెళ్లగా మిగిలిన వాహనాలు ఆయన్ను అనుసరించాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ముఖ్యంగా మత్తు పానీయాలను సేవించి వాహనాలను నడపడం చాలా ప్రమాదకరమన్నారు. మాదక ద్రవ్యాలను సేవించి వాహనాలు నడిపినప్పుడే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చొరవ చూపిస్తోందన్నారు. వాహన చోదకులు నిబంధనలను పాటించడం వల్ల ప్రమాద రహిత సమాజ స్థాపనకు అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా వాహన చోదకులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రోడ్డు రవాణా ప్రాంతీయ రోడ్డు రవాణా శాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బాలకృష్ణకు ఘన సన్మానం

ప్రజా భూమి, హిందూపురం

స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్ పునరుద్ధరణ కార్యక్రమానికి విచ్చేసిన బాలకృష్ణ ను ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, ఉద్దండం చంద్రశేఖర్ తో పాటు స్థానిక నాయకులు సన్మానించడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఇంటి స్థలాలు తదితర సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు దోహదపడాలని వినతి పత్రం అందించారు. అదేవిధంగా తాను స్వీయంగా రచించిన మహా మనిషి పుస్తకాన్ని ఉద్దండం చంద్రశేఖర్ బాలకృష్ణకు




అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, పాత్రికేయుల సమస్యల సాధన కోసం తన ప్రాణాలైనా అర్పిస్తానని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ఎంతోమంది పాత్రికేయులు ప్రాణత్యాగం చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ జిల్లా పాత్రికేయుల సమస్యలతో పాటు రాష్ట్రస్థాయిలో కూడా మీడియా వర్గాల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు.

## సమాజాభివృద్ధిలో పాత్రికేయులు ఎంతో కీలకం-రెండు నెలల్లో జర్నలిస్టులకు ఇంటి పట్టాలు

### -ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజాభివృద్ధిలో పాత్రికేయులు ఎంతో కీలకమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల స్థానిక ప్రెస్ క్లబ్ ను ఆధునీకరించగా మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం సహకార అందించిన పరిగికి చెందిన దివ్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వేణుగోపాలరావు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో అందరికీ అన్ని విషయాలు తెలిసి ఉండవని, అయితే ఏ మూలలో ఏమీ జరిగినా పాత్రికేయులకు తెలుస్తుందన్నారు. తెలియని విషయాల గురించి ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి పాత్రికేయులు తీసుకెళ్లి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కాగా హిందూపురం జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కలను



రెండు నెలల్లో నెరవేరుస్తామని పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న ప్రెస్ క్లబ్ ను దాతల సహకారంతో జర్నలిస్టులు ఆధునీకరణ చేయడం పట్ల అభినందించారు. జర్నలిస్టులు ఎన్నో ప్రయాసలకు గురై వార్తలను సేకరిస్తుంటారని, వారికి భద్రత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. పాత్రికేయుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపై హిందూపురం ఎప్పుడొచ్చినా జర్నలిస్టుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి అభివృద్ధి, సమస్యలపై చర్చిస్తానన్నారు. ఇంటి పట్టాల విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందని, రెండు నెలల లోపు ఇంటి పట్టాలను అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం నుంచి రుణాలను సైతం మంజూరు జరిగే విధంగా చూస్తామన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాలకృష్ణకు మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## హిందూపురంపై ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానం

### -పరిశ్రమలు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా

### -మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే హిందూపురం నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభిమానం ఉందని సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి విషయమై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని, ప్రత్యేక నిధులను తీసుకుని రావడంతో పాటు ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొని వచ్చి హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దుతానని తెలిపారు. హిందూపురం నియోజకవర్గానికి టిడిపి వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు ప్రాతినిత్య వహించిన నియోజకవర్గం కావడంతో ఈ నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. అందువల్ల అభివృద్ధి కోసం విరివిగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధికి రూ. 65 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో రివర్స్ టెండరింగ్ విధానం పేరుతో ఈ నిధులను గత ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాభివృద్ధి కోసం మరోసారి డిపిఆర్ ను సిద్ధం చేయించడం జరిగిందని, దాని అనుసరించి పట్టణ అభివృద్ధికి రూ. 92 కోట్లు నిధులు అవసరమని ముఖ్యమంత్రికి వివరించిన వెంటనే నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు హంద్రీనీవా కాలువల అభివృద్ధి కోసం రూ. 120 కోట్లు అవసరమని వివరించడం జరిగిందన్నారు, తాము అధికారంలో ఉన్న సమయంలో చిలమత్తూరు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా నీటిని అందించడానికి రూ. 550 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి, దానికి సంబంధించి నిధులను సైతం కేటాయించడానికి సిద్ధం చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో ఆ నిధులను తీసుకురాలేక పోయామన్నారు. దీనిపై సైతం డిపిఆర్ సిద్ధం చేసి నిధులను తీసుకుని వచ్చి ఎత్తిపోతల పథకం ద్వారా చిలమత్తూరు మండలానికి హంద్రీనీవా నీటిని అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హిందూపురం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలను తీసుకుని వచ్చి రాష్ట్రంలోనే హిందూపురం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ఎంచుకొని ముందుకు పోతున్నామన్నారు. అక్రమ మద్యం రవాణాను అడ్డుకట్ట వేయడంలో పోలీసులు తీవ్ర కృషి చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677